POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

వార్షిక చందా 300/-రూ॥

సంచిక 12-13

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

23-30 మార్చి 2017, 23 జ.స్సాని,01 రజబ్ 1438 హి.ఖ, 23-30 అమాన్ 1396,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**మన ఆరాధ్య దైవం ఎంతటి ఘనుడనగా పూర్వంలో ఉన్నట్లే నేడు కూడ అతడు సజీవంగానే యున్నాడు. గతంలో సంభాషించినట్లే నేడు కూడ అతడు సంభాషించును. ఇంతకు ముందు ఆలకించినట్లుగానే ఇప్పడు కూడ అతడు ఆలకించును. నేటి కాలంలో అతడు కేవలం ఆలకిస్తాడు కాని సంభాషించడు అనే ఆలోచన వ్యర్థమైనది. వాస్తవానికి అతడు ఆలకిస్తాడు, సంభాషిస్తాడు. అతని విలక్షణాలన్ని అశాశ్వితమైనవి, అనాది గాంచినవి. అతడు తన ఏ విలక్షణంను గతంలో కోల్పోలేదు. ఇక ముందు ఎన్నడు కూడ కోల్పోడు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం**

ఓ శ్రోతలారా ! శ్రద్ధగా ఆలకించుము. మీ దైవం మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు? మీరు కేవలం అతని వారులే కావలెనని, ఈ భువిలో, నింగిలో అతనికి మరొకరిని సాటిగా చేయకూడదని మాత్రమే కోరుకుంటున్నాడు. మన ఆరాధ్య దైవం ఎంతటి ఘనుడనగా పూర్వంలో ఉన్నట్లే నేడు కూడ అతడు సజీవంగానే యున్నాడు. గతంలో సంభాషించినట్లే నేడు కూడ అతడు సంభాషించును. ఇంతకు ముందు ఆలకించినట్లుగానే నేడు కూడ అతడు ఆలకించును. నేటి కాలంలో అతడు కేవలం ఆలకిస్తాడు కాని సంభాషించడు అనే ఆలోచన వ్యర్థమైనది. వాస్తవానికి అతడు ఆలకిస్తాడు, సంభాషిస్తాడు. అతని విలక్షణాలన్ని అశాశ్వితమైనవి, అనాది గాంచినవి. అతడు తన ఏ విలక్షణంను గతంలో కోల్పోలేదు. ఇక ముందు ఎన్నడు కూడ కోల్పోడు. అతడు ఎంతటి ఏకేశ్వరాధకుడనగా అతనికి భార్య, పిల్లలు ఎవ్వరు లేరు. అతనికి అతడే ఉదాహారణుడు, అతనికి సాటి మరెవ్వరు లేరు. అతని వలే మరెవ్వరు కూడ ఏ ప్రత్యేక లక్షణాన్ని కల్గి యుండలేరు. అతనికి సమానులు ఎవ్వరు లేరు. అతనిలో గల సుగుణాలు మరొకరిలో లేవు. అతనికి బలం తక్కువేమి లేదు. అతడు దూరంలో ఉన్నా కూడ సమీపంలోనే ఉంటాడు. అతడు సమీపంలో ఉన్నా కూడ దూరంగానే ఉంటాడు. అతడు తనకు తానుగా దైవ స్వప్నికులకు ఒక రూపంలో కనువిందు చేసుకొనును. కాని అతనికి ఎలాంటి రూపం లేదు, ఎలాంటి శరీరం లేదు. అతడు అందరి కన్న ఉన్నత స్థానములో ఉన్నాడు కదా అని అతని క్రింద మరొకరు ఉన్నారని చెప్పలేము. అతడు సింహాసనంను అదిష్టించినంత మాత్రమున అతడు భువిపై లేడని నిరూపించలేము. అతడే కేంద్ర భిందువు సంపూర్ణ సుగుణాలన్నింటికి, అతడే వేధిక స్వచ్ఛమైన పొగడ్తలన్నింటికి, అతడే మూల చెలిమ ప్రత్యేకతలన్నింటికి, అతడే నిదర్శనము శక్తులన్నింటకి, అతడే నిలయం అనుగ్రహములన్నింటికి, అతడే ఆశ్రయుడు అన్ని కణాలకు, అతడే చక్రవర్తి అన్ని ప్రాంతాలకు, అతడే సుగుణుడు అద్భుతాలన్నింటికి, అతడే పవిత్రుడు అన్ని లోపాలు మరియు బలహీనతల నుండి, భూమ్యాకాశములో గల వారందరు ఆరాధించు విషయంలలో అతడే ప్రత్యేకుడు.

(కిస్తియే నూహ్ రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 10)

వ్యక్తిత్వంలో ఏకాకి పోటితత్వం ఉండడం తప్పుకాదు "**ఫస్తబికుల్ ఖైరాత్** " అనగా పుణ్యమైన , శ్రేష్ఠమైన కర్మలలో పోటి పడుము. మరియు శక్తులన్నింటిని ఉపయోగిస్తూ అందరికన్న ముందు నిలువుము. ఎవరైతే శ్రేష్ఠమైన మార్గముల ద్వారా పుణ్యకర్మలలో అగ్రస్థానము సాధించుదురో, అతడు వాస్తవానికి అసూయ భావాన్ని పావన దృక్పథంగా తనలో కల్గి ఉంటాడు.

**(తబ్లీఘ్ ఎ రిసాలత్, సంపుటి 5, పుట 75)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అనుచరులలో ఒకరు, ఖాదియాన్ నివాసి, అంధుడైన హాఫిజ్ ఒక వైద్యుని వద్దకు వెళ్ళి తన చెవులు మారు మ్రోగుచున్నవి, ఇతరుల మాటలు వినబడడం లేదు, వైద్యం చేయమని కోరెను. అందుకు వైద్యుడు మీ చెవులు పొడి భారినవి, మీరు రోజు పాలు త్రాగండి అని సెలవిచ్చిరి. అందుకు అతను నాకు ప్రతి రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వంటశాల నుండి రొట్టెలు లభించుచున్నవి కాని, ఈ పాలను నేను ఎక్కడి నుండి సర్దుబాటు చేసుకోను అని ఆవేధన పడుచుండగా, ఆ సమయంలో హజ్రత్ మోళ్వి షేర్ అలి సాహెబ్ (ర.అ) గారు ఆ దారి వెంట నడుచుచుండగా వారికి ఆ సంభాషణంతయు వినిపించెను. వారు నిశ్శబ్దముగా ముందుకు వెళ్ళిపోయిరి. ఆ రోజు రాత్రి ఒక వ్యక్తి సుమారు లీటరున్నర పాలు తెచ్చి హాఫిజ్ గారింట్లో ఇచ్చి వెళ్ళెను. అలా ప్రతి రోజు ఆ వ్యక్తి నిశ్శబ్దముగా వచ్చి పాలు ఇచ్చి వెళ్ళేవాడు. ఇలా క్రమము తప్పకుండ కొనసాగుచుండెను. ఒకరోజు హజ్రత్ హాఫిజ్ గారు తన వృత్తాంతమును షేక్ అబ్దుల్ అజీజ్ గారికి వివరించెను.

షేక్ అబ్దుల్ అజీజ్ గారు ఇలా తెల్పిరి: క్రమము తప్పకుండ, సంవత్సరమున్నర పాటుగా, అది కూడ డబ్బులు అడగకుండ పాలు ప్రోయువారు ఎవరో తెలుసుకోవలెనన్న కోరిక నాలో కల్గెను. ఆ ఆలోచన కల్గడంతోనే ఆ వ్యక్తి రావడానికి పూర్వమే నేను హాఫిజ్ గారి ఇంటిముందు పచార్లు చేయుచుంటిని. ఇంతలోనే ఒక వ్యక్తి చేతిలో పాత్రను పట్టుకొని హాఫిజ్ గారి ఇంట్లోకి ప్రవేశించెను. చలి కాలమైనందున హాఫీజ్ గారు ఇంట్లో మంచము పైన కూర్చోని యుండిరి. అలవాటు ప్రకారం ఆ వ్యక్తి పాలు పోయుచుండగా ఆ వ్యక్తిని చూచుటకు నేను లోనికి ప్రవేశించితిని. నా అలికిడి విని అతను ఒక కోనకు దాచుకొనెను. చీకటి వలన నేను అతనిని గుర్తించలేక పోయితిని. అందుకే అతని వద్దకు వెళ్ళి మీరు ఎవరని అడుగగా? సన్నని శబ్దంలో షేర్ అలి అని సమాధానం ఇచ్చెను. మౌళ్వి సాహెబ్ గుట్టుగా దాచిన విషయంను బట్టబయలు చేసినందుకు నేను సిగ్గుతో తల దించుకొని, కొంత సేపటివరకు నేను కూడ వారిముందుకు వెళ్ళ లేకుంటిని, వారి ముందు నిల్చుటకు బిడియ పడితిని. (గౌ॥ షేర్ అలీ జీవిత చరిత్ర, అల్ ఫజల్ రబ్వా)

☆☆☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: -

# అహ్మదియ్య జమాఅత్ ఆవశ్యకత

(రెండవ భాగం)

మార్చి 23 నాటి మసీహ్ మౌవూద్ దినోత్సహంను పురస్కరించుకొని

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధ్యాత్మిక సింహాసనంపై మరల కూర్చొబెట్టు కార్య మును పూర్తి చేయుటకు బహిర్గత, అంతర్గత ఆదేశాల సారంశమును తెలుసుకొనునంత వరకు ప్రగతి సాధించలేరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్ర ప్రథమముగా ముస్లిములకు తెలిపెను. దీని కొరకు వారు ఒక సంఘమును స్థాపించిరి. ధర్మమునకు ప్రాపంచిక విషయముల కంటె ఎక్కువ ప్రాధాన్యతనిచ్చుదుమను షరతును బైఅతు ప్రతిజ్ఞయందు పొందుపరచెను . చీడపురుగుల వలే ముస్లింలను నాశనము చేయు విషయము కూడ ఇదే. ప్రపంచము వారి చేతికి అందనప్పటికి వారు దాని వైపే పరుగిడుచుండిరి. ఇస్లాం ప్రగతి వారి దృష్టిలో రాజరిక ప్రాప్తి, ముస్లిములనబడు వారి విధ్య, వ్యాపార అభివృద్ధి మాత్రమే. నామమాత్రపు ముస్లింలవలె గాక ఆచరణయోగ్యమైన ముస్లింలుగా తిర్చిదిద్దుటకు ప్రపంచమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంవచ్చి యుండిరి.దాని నిర్వచనము పవిత్ర ఖురాన్ యందు ఇట్లు గలదు. **"మన్ అస్లమ వజ్హహూ లిల్లాహి''** తమ సర్వస్వమును అల్లాహ్‌కు సమర్పించుకొనుము. తమ ప్రాపంచిక అవసరాలను ధార్మిక అవసరాలకు అనుగుణముగా మార్చుకొనుట. ఇది సాధారణ విషయం కాదు. ఇతర ధర్మములకు, ఇస్లాం ధర్మమునకు గల తేడా ఇదియే. మీరు విధ్యను అభ్యసించకుము, వ్యాపారము చేయకుము, పరిశ్రమలను స్థాపించకుము, తమ ప్రభుత్వములను రక్షించుకొనుటకు ప్రయత్నించకుము అని ఇస్లాం ఆదేశించడం లేదు. అది కేవలం మానవుని దృష్టికోణమును, అలోచన సరళిని మాత్రమే మార్చును. సర్వ కార్య పరిష్కార మార్గాలు రెండు. ఒకటి పొట్టుతో లోపలనున్న పప్పును పొందుట. రెండవది పప్పును పొందుట. పొట్టుతో పప్పును పొందుగోరు వాని జయము తప్పనిసరి కాదు. కాని పప్పు పొందు వానికి పొట్టు కూడ లభించును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరుల కృషి ధర్మము కొరకు మాత్రమే ఉండేది, అంతమాత్రమునే వారు ప్రాపంచిక సుఖములు పొందక పోవడం అనేది సత్యదూరము, ధర్మము లభించు వారి వెనుక ప్రపంచము బానిసగా వచ్చును. కాని ప్రపంచముతో ధర్మము పొందడమనేది దుర్లభము. అలా ఏనాడు అది లభించదు. అలాగైతే ఒకప్పుడు మిగిలిన ధర్మముకూడ చేయిజారును. కావున ప్రవక్తల పద్దతిని అవలంబించి అల్లాహ్ ఆదేశాలననుసరించి ధర్మమును పొందుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశించిరి. వీరు వచ్చినప్పుడు ముస్లిములలో రెండు విధములైన ఉధ్యమములుండేవి, ఒకటి ముస్లిములు బలహీనులైరి కనుక వారు ప్రాపంచిక బలమును పొందుటకు ప్రయత్నించవలెను. వీరి రెండవ ఉధ్యమము ధర్మమును శ్రద్దతో అమలు చేసినచో అల్లాహ్ ప్రపంచమును తప్పక ప్రసాదించును.

ప్రార్దనా, ఉపవాస వ్రతాల శ్రద్ద చూపించి, మంచి వారిని పరదాలో నుంచు స్త్రీలవలే చేయు సూఫీల ఉధ్యమము వలే ఇది యున్నదని కొందరు తప్పుగా భావించిరి. వీరు ఈ విధముగా చేసినచో నిశ్చయముగా పప్పు పేరిట పొట్టును పొందు బోధచేయువారు. కాని వీరిట్లు చేయలేదు. మానవుని మేదస్సును పెంపొందించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేసే, తెలివిని చురుకుగా చేయుటకు అల్లాహ్ ధర్మమును ప్రసాధించునని వారు బోధించిరి. నిజాయితిగా ధర్మమును పాటించు వానిలో ధర్మము, నైతిక విలువలను, కార్యములను ఆశించు శక్తిని, త్యాగము, దానములు చేయు స్వభావమును పుట్టించునని వీరు బోధించిరి. మీరు ప్రార్దనలు సలుపుము, ఉపవాస వ్రతమునాచరించుము, హజ్ చేయుము, జకాత్ చెల్లించుము, కాని ఆ ప్రార్దనలు, ఆ ఉపవాసాలు, ఆ హజ్, పవిత్ర ఖురాన్ చూపినట్లుండవలెను. పవిత్ర ఖురాన్ మిమ్ములను గుంజిల్లు తీయమని కోరడం లేదు, మీరు ఉ పవాసము ఉండుమని గాని, నిరార్దకముగా తమ దేశమును విడుచుటకు గాని, తమ సంపత్తిని వ్యర్దపరుచుకొనుమని గాని కోరడంలేదు. ప్రార్దనను గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు చెప్పెను, **"ఇన్న స్సలాత తన్‌హా అనిల్ ఫహషాయి వల్ మున్కరి"** ప్రార్దన మీనుండి దౌష్ట్యమును, నిరాకరణను దూరము చేయును. పవిత్ర ఖురాన్ తెల్పిన ఫలితము మీప్రార్దన నుండి రానిచో మీ ప్రార్దన ప్రార్దన కాదు, ఉపవాస వ్రతమును గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు నుడివెను **"ల అల్లకుమ్ తత్తకూన్"** మీపై ఉపవాస వ్రతము నిర్ణయించబడినది. మీరు ఉపవాస వ్రతము ఆచరించినప్పుడు పై ఫలితము రానిచో మీరు ఉపవాస వ్రతమును గాక ఉపవాసమును మాత్రమే పాటింతురని మిమ్ము ఉపవాసమునకు గురి చేయు ఉద్దేశ్యము అల్లాహ్‌కు లేదు. హజ్‌ను గూర్చి ఇట్లు నుడివెను: ఇది తిరగబడు ఆలోచనలను ఆపి, పరస్పర జగడములను రూపుమాపును. అనగా హజ్ తిరుగుబాటు తనమును, వ్యసనమును, దౌష్ట్యములను, కలహాలు దూరము చేయు సాధనము. '' జకాత్‌ను గూర్చి ఇట్లు గలదు: **"ఖుజ్ మిన్ అమ్వాలిహిమ్ సదకాతిన్ తుతహ్హిరుహుమ్ వతు జక్కిహిమ్ బిహా''** దానము వ్యక్తిత్వమును పరిశుద్ద పరుచుటకు, హృదయము ఆలోచనలకు పవిత్రత నొసంగుటకు నిర్ణయించబడినది, పై ఫలితములు రానిచో మీ దానము, మీ హజ్ కేవలము ప్రదర్శనములే, కావున మీరు ప్రార్దనలు సలుపుము, ఉపవాస వ్రతమును నిర్వర్తించుము, దానములు చేయుము, హజ్ ఒనరించుము కాని వాటి ఫలితములు వచ్చినప్పుడు మాత్రమే అవి స్వీకరించ బడును. మీరు దౌష్ట్యమును, నిరాకరణను వదిలివేయుము. అల్లాహ్‌కు బయపడుము. అబద్దము, మోసము, దుర్మార్గము, జగడముల నుండి దూరముండుము. వ్యక్తిగత, జాతియ పరిశుద్దత, హృదయ పవిత్రత మీకు లభించవలెయును. ఈ ఫలితము కల్గని వానిని నేను నా సంఘము లోని వాడు కాదని నిర్దారింతుననిరి. సారంశమును పొందుట అల్లాహ్ ఉద్దేశ్యమని ఇస్లాం ఏఒక్క ఆదేశము కూడ అవివేకముది కాదని, అల్లాహ్ కన్నులకు కనిపించడు గాని, హృదయమునకు కనిపించునని, అల్లాహ్‌ను చేతులతో స్పర్శించలేము కాని, ప్రేమా భిమానాలతో స్పర్శించగలమని పలికిరి. ధర్మ ఉద్దేశ్యము జ్ఞానవయవాలను అదుపు చేయుట కాదు, హృదయమును, ఆలోచనా సరళిని పరిశుద్ద పరుచుకొని అల్లాహ్‌ను దర్శించు శక్తులుద్భవించి అతనిని స్పర్శించగలిగి, అతని పిలుపును వినుటయేనని అనిరి. ఈ విషయములను సూచించుచు ఇస్లాం ప్రగతి కొరకు వీరు ఒక క్రొత్త మార్గమును చూపెను, ఫలితముగా ఒక చిన్నపాటి సంఘము, అదికూడ ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాధాన్యతనిచ్చు సంఘము ఏర్పడినది. ఇస్లామ్ ఆధ్యాత్మికా భివృద్ధికి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక ప్రభుత్వము కొరకు అన్ని రకాల త్యాగములకై సిద్దపడెను. ఎక్కడ ఒక చిన్న వ్యవస్థ, ఎక్కడ ముస్లిముల సమూహము? మీరిది ఆలోచించితిరా? ఇస్లామ్ ప్రచారము, ప్రగతి కొరకు ఈ చిన్న వ్యవస్థ చేయుచున్న కృషిలో వీరికంటే వేలరెట్లు అధికముగా నున్న ముస్లిములు ఈ సంఘమంతైన లేదా వీరు చేయుచున్న కృషిలో కనీసం నాల్గువ వంతైన చేయుచున్నారా? ఈ మార్పు ఎలా కల్గెను? అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదియులను ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాముఖ్యతనిమ్మని ఆదేశించిరి, ఈ సత్యము అహ్మదియులకు తెలిసినప్పుడు వీరి ఆచరణలలోనే మార్పు కల్గినది. ఒక నిజమైన అహ్మదియుని ప్రార్దన, ఒక సామాన్య ముస్లిము ప్రార్దనలా కాదు. రూపము, వాక్యములు అవేఅయినను అహ్మదియుని ప్రార్దన, ప్రార్దనా నిమిత్తము సలుపును. అల్లాహ్‌తో సంబంధము పెంచుకొనుటకు సలుపును, మిగితావారు అల్లాహ్‌తో సంబంధమేర్పరచుటకు ప్రార్దనలు చేయుదురా? అని ప్రశ్నించవచ్చును. నా సమాధానము ఏనాటికి కాదు అనియే యుండును. ఎందుకనగా దురదృష్టము కొలది ముస్లిములలో నేడు అల్లాహ్‌తో నాటి సంబంధమేర్పడదనే భావము చోటుచేసుకున్నది. అల్లాహ్ ఇప్పుడు తన దాసులతో మాట్లాడడు, దాసుడు అల్లాహ్‌తో ఏ పనిని కూడ చేయించలేడను తప్పుడు భావన వారిలో ఉద్భవించినది. మీరే ఆలోచించుము. ఇట్టి ఆలోచనల మధ్య ఆ శ్రద్ద ఎలా కల్గును. అల్లాహ్ సువార్త వాణిని తిరస్కరించు చున్నారు. అంతకు పూర్వము అల్లాహ్ సువార్త వాణి అవతరణను నమ్మువారుండిరి.ఇంతే కాదు అల్లాహ్ తమతో మాట్లాడునను వారుకూడ లేకపోలేదు. కాని శతాబ్దినుండి ముస్లిములు పూర్తిగా అల్లాహ్ సువార్త వాణి అవతరించదని నమ్మివున్నారు. ఇట్టి ప్రకటనను కొందరు ఉలమాలు అవిశ్వాసముగా నిర్ణయించిరి.అల్లాహ్ నాతో మాటలాడునని, నాతోనే కాకుండ నన్ను అనుసరించి, నా అడుగుజాడలో నడుచువానితో, నా బోధనను నమ్మి నా మార్గదర్శనమును స్వీకరించువానితో కూడ అల్లాహ్ మాట్లాడు నని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రపంచమునకు తెల్పెను. నిరంతరము వారు అల్లాహ్ మాటలను

(7 వ పేజి లో చదువగలరు)

# జుమా ప్రసంగము

ఫిబ్రవరి 20వ రోజు జమాఅత్‌లో ముస్లేహ్ మౌఊద్ భవిష్యవాణిగా ఖ్యాతి చెందినట్లు మనకు తెలుసు. ఇదొక వైభవోపేతమైన భవిష్యవాణి. ఇందులో ఒక గొప్ప కుమారుడు జన్మించునని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వార్తనందించబడెను. వారి అనన్య ప్రత్యేకతలు ప్రస్తావించబడినవి. అతడు సుదీర్ఘ వయసు పొందునని కూడ వార్త గలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాపించిన జమాఅత్ ముస్లేహ్ మౌఊద్ కాలములో అసాధారణ అభివృద్ధి చెందునని భవిష్యవాణి గలదు.

మూడు రోజుల తరువాత ఫిబ్రవరి 20 వచ్చును. నేడు నేను హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు వాక్యములలోనే ఈ విషయము గురించి కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. సత్యాత్మతో సత్కరించు విషయము వారి ఉనికిలో పూర్తి అయిన విషయమును ఈ భవిష్యవాణి వివరించును.

ప్రపంచ దృష్టిలో మానవుడు నీచునిగా భావించబడినను దేవుని తరపున లభించినదే నిజమైన గౌరవము. ఒకవేళ ఆ వ్యక్తి అల్లాహ్ తఆలా మార్గములో నడిచినచో అతని ఆస్థానములో అతనికే గౌరవము లభించును. ఎవరైనా అసత్యమాడి తన ప్రకటనను నిరూపించి, తన తెలివి తేటల వలన ప్రజలలో విజయము సాధించినను అల్లాహ్ తఆలా ఆస్థానములో అతనికి గౌరవము లభించదు. అల్లాహ్ తఆలా ఆస్థానములో గౌరవము లభించని వ్యక్తి బాహ్యముగా ఎంత గౌరవము పొందినను అతడు పోగొట్టుకున్నాడు తప్ప ఏమియును పొందలేదు. తుదకు ఒక రోజు అతడు అవమానాకి గురి అగును.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణులను కూడ మక్కా వాసులు స్వయం కల్పితాలని ప్రచారం చేసేవారు. నవూజ్ బిల్లాహ్ ఒకవేళ క్రైస్తవుల, యూదుల ప్రకారం రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణులు స్వయం కల్పితాలే అయినచో అల్లాహ్ తాలా తన పౌరుషంను చూపించుచూ క్రైస్తవులపైనా, యూదులపైనా దైవవాణిని అవతరింపజేసి అసత్యాన్ని బయట పెట్టవలసినది. కాని అల్లాహ్ తాలా వారికి దైవవాణి అనే అదృష్టమును అనుగ్రహించ లేదు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారు సత్యవంతులే అని నిరూపించుటకు మరియు వారి (స) శత్రువులు క్రైస్తవులు, యూదులు అసత్యవంతులు అనుటకు ఈ ఒక్క ఆధారం చాలును.

اِنَّ الَّذِیْنَ اتَّبَعُوْكَ فَوْقَ الَّذِیْنَ كَفَرُوْٓا اِلٰی یَوْمِ الْقِیٰمَةِ చెప్పి అల్లాహ్ తఆలా ఒక రోజు నీకు సిద్ధమైన జమాఅత్ లభించును, అనంతరం ఆ జమాఅత్ సంబంధమును నీతో దృఢపరచుచు పోవును. తుదకు ఒక రోజు ఆ జమాఅత్ నీకు ప్రతిరూపముగా మారును. కొందరు నీకు వ్యతిరేకులుగా కూడ మారుదురు. కాని నీ బైఅత్ చేయు వారికి నీ తిరస్కృతులపై ప్రళయ దినము వరకు విజయమందించును. నీవు ఇమామ్ కాగానే ఈ విజయము మొదలగును. ఈ జమాఅత్ నీకు అప్పగించబడిన రోజు నుండే నిన్ను విశ్వసించేవారికి నీ వ్యతిరేకులపై విజయము మొదలగును."

నేను జమాఅత్ సంస్కరణ మరియు ఇస్లాం పటిష్ఠతకు ఏదేని కార్యచరణను తలపెట్ట దలచినచో అల్లాహ్ తాలా ఫాతిహా అధ్యాయము నుండియే నాకు ఎంతో విశ్లేషణాత్మకమైన కార్యచరణను అందించును. దానిని అనుసరించినచో ఇస్లాం ఎంతగా అభివృద్ధి చెందుననగా శత్రువులు ఈర్ష్య చెందుతూ ఒకింత ఆశ్చర్యమును వ్యక్త పర్చెదరు. అంతేగాకా ఇస్లాం సాంప్రదాయమును పొగడకుండా ఉండలేని పరిస్థితి వారికి వచ్చును. ఈ కార్యచరణను అనుసరించినచో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కాలంలో ఇస్లాం వ్యవస్థను, ఇస్లాం సాంప్రదాయమును అర్థం చేసుకొనుటలో ముసల్మానులు చేసిన తప్పిదములన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహము వలన తప్పకుండా దూరమవును. ఇవన్నియు అల్లాహ్ తాలా నాకు కేవలం ఫాతిహా అధ్యాయము నుండే నేర్పించెను. ఈ స్వప్న అసలు భావమేమనగా నా అంతర శక్తులలోనే ఫాతిహా విద్య ప్రత్యేకముగా ఖుర్ఆన్ భావము సాధారణంగా పెట్టబడెను. అది సమయానుసారము అంతర దైవవాణి ద్వారా వెలువడుచుండును."

సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 17 ఫిబ్రవరి 2017 (17 తబ్లీఘ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఫిబ్రవరి 20వ రోజు జమాఅత్‌లో ముస్లేహ్ మౌఊద్ భవిష్యవాణిగా ఖ్యాతి చెందినట్లు మనకు తెలుసు. ఇదొక వైభవోపేతమైన భవిష్యవాణి. ఇందులో ఒక గొప్ప కుమారుడు జన్మించునని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వార్తనందించబడెను. వారి అనన్య ప్రత్యేకతలు ప్రస్తావించబడినవి. అతడు సుదీర్ఘ వయసు పొందునని కూడ వార్త గలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాపించిన జమాఅత్ ముస్లేహ్ మౌఊద్ కాలములో అసాధారణ అభివృద్ధి చెందునని భవిష్యవాణి గలదు. హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ అల్ ముస్లేహ్ మౌఊద్ గారి 52 సంవత్సరముల ఖిలాఫత్ కాలములో ఈ భవిష్యవాణి భాగములన్నియు అక్షరాలా పూర్తి అయినట్లు అహ్మదియ్యా జమాఅత్ చరిత్ర సాక్ష్యముగా నిలిచినది. ఒక నీతిమంతునికి, ఆధ్యాత్మిక దృష్టిగల వ్యక్తికి ఈ ఒక్క భవిష్యవాణియే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక్క బలమైన నిదర్శన మగును.

మూడు రోజుల తరువాత ఫిబ్రవరి 20 వచ్చును. నేడు నేను హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు వాక్యములలోనే ఈ విషయము గురించి కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. సత్యాత్మతో సత్కరించు విషయము వారి ఉనికిలో పూర్తి అయిన విషయమును ఈ భవిష్యవాణి వివరించును.

1914 సం॥లో హజ్రత్ ముస్లేహ్ మౌఊద్‌ను అల్లాహ్ తఆలా ఖిలాఫత్ ఆస్థానముపై కూర్చోబెట్టెను. ముస్లేహ్ మౌఊద్ భవిష్యవాణిలోని విషయములన్నియు హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఉనికిలో పూర్తి అయినట్లు మనకు కనిపించుచున్నవి. అప్పుడు కూడ వారే ముస్లేహ్ మౌఊద్ అని జమాఅత్ విద్యావంతులు, జమాఅత్ సభ్యులు భావించుచుండిరి. కాని 1944 సం॥ వచ్చే వరకు వారు (ర) స్వయముగా ఈ విషయమును ప్రకటించలేదు. అనగా అప్పటికే వారు (ర) ఖలీఫాగా 30 సంవత్సరములు బాధ్యతలను చేపట్టిరి. ఆ తరువాత కాలంలో వారు తమ ఒక సత్య స్వప్నము వలన తానే ముస్లేహ్ మౌఊద్‌నని ప్రకటించుకొనిరి. ఈ విధముగా ప్రకటించుకొనుటను మరియు పూర్తి సత్య స్వప్నమును వివరించుటను నేను నా స్వభావ రీత్య ఇబ్బందిగా మరియు చాలా భారముగా భావించు కొనుచున్నాను. అంతేగాకా నేను నా స్వభావ రీత్య నా సత్య స్వప్నములను, సువార్తవాణులను ఇతరులకు తెలుపుటలో నేను వెనుక ముందాడు తుంటాను. కాని కొన్ని సందర్భాలలో

కొన్నింటిని ఈ విధముగా ప్రకటించుకోవలసి వస్తుందని కూడ వారు తెల్పిరి. మొత్తానికి జమాఅత్‌కు చెందిన కొందరు ప్రముకులు, విద్యావంతులు మీరే ముస్లేహ్ మౌవూద్ నని ప్రకటించుకొమ్మని సలహాలు ఇచ్చేవారు. కాని వారు (ర) మాత్రం ప్రకటించుకోవలసిన అవసరం ఏమున్నది? ఒకవేళ నేనే ముస్లేహ్ మౌవూద్ అయినచో, భవిష్యవాణి నాలో పూర్తి అయినచో సరిపడును కదా!, ఇందుకు విడిగా ప్రకటన చేయాల్సిన అవసరం లేదని వారందరికి సమాధానం ఇచ్చేవారు. జమాఅత్ సభ్యులకు సమాధానం ఇచ్చే క్రమమంలో ఒక చోట వారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చూపించిన తరువాత ప్రచురించిన ముస్లిం సమాజ సంస్కర్తలలో ఎందరు ప్రకటించుకొన్నారు?. మరల వారు (ర) ఈ విషయమును గూర్చి తెల్పుచూ ఇలా వివరించిరి: నాకు ఔరంగజేబ్ కూడ ముస్లిం సమాజ సంస్కర్తగా కనిపించుచున్నారు, వారు ఏనాడైన ప్రకటించుకొన్నారా?, ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ గారిని కూడ సమాజ సంస్కర్తగా పేర్కొనడం జరుగుతుంది. కాని ఏనాడైన వారు ఈ విషయమును ప్రకటించుకొన్నారా? అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రశ్నించడంను నేను స్వయముగా విన్నాను. అంతేగాకా అవతార పురుషులు కాని వారికి ప్రకటించుకోవలసిన అవసరం ఏమి లేదు. ప్రకటణలు కేవలం అవతార పురుషులు చేయుదురని సువార్తవాణులలో గలదు. అవతార పురుషులు కాని వారిని మాత్రం వారి కార్య దీక్షతను బట్టి గుర్తించుకోవాలి. ఒకవేళ వారు చేపట్టిన కార్యము పరిపూర్తి చెందుచున్నచో వారు ప్రకటించుకోవలసిన అవసరం లేదు. ఈ విషయంలో వారు ప్రకటించుకొనుటకు సముఖిత చూపకున్నను ఈ భవిష్యవాణికి వారే అర్హులని మనము సాక్ష్యమిచ్చెదము. ఒకవేళ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ నేను సమాజ సంస్కర్తను కాను అని ప్రకటించుకొన్నా కూడ వారి కార్యము దృష్ట్యా మీరే సమాజ సంస్కర్తలని మనము సాక్ష్యమిచ్చెదము. ఎందుకనగా సమాజ సంస్కర్త ప్రకటించుకోవాలనే నిబంధన ఎక్కడా లేదు. ప్రకటణ కేవలం అవతారుని రూపంలో గల సమాజ సంస్కర్తకే అవసరం. అంతేగాని ఒక ప్రవక్త కాని వ్యక్తి క్షీణ దశలో ఉన్నా ఇస్లాంను మరల ప్రగతి పథంలో ముందుకు నడుపుటకు ప్రయత్నిస్తూ, శత్రువుల దాడులను సమర్థవంతముగా ఎదురుకొనుచున్నచో వారు తమను గూర్చి ప్రకటించుకోలేకున్నను వారే సమాజ సంస్కర్తయని మనము స్వీకరించెదము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు ప్రవక్తులు, ప్రవక్తుత్వంలో గల సమాజ సంస్కర్తలు ఈ ఇరువురు మాత్రవే తమను తాము ప్రకటించుకొందురు.

వారు (ర) మరల ఈ విధముగా తెల్పిరి: నా దృష్టిలో ముస్లేహ్ మౌవూద్‌ను నేనే అని ప్రకటించుకోవలసిన అవసరం నాకు లేదు. వ్యతిరేకుల ఇటువంటి మాటల వలన కూడ ఆందోళన చెందవలసిన అవసరం మనకు లేదు. ఇందులో ఎలాంటి అవమానం లేదు. ప్రపంచ దృష్టిలో మానవుడు నీచునిగా భావించబడినను దేవుని తరపున లభించినదే నిజమైన గౌరవము. ఒకవేళ ఆ వ్యక్తి అల్లాహ్ తఆలా మార్గములో నడిచినచో అతని ఆస్థానములో అతనికే గౌరవము లభించును. ఎవరైనా అసత్యమాడి తన ప్రకటనను నిరూపించి, తన తెలివి తేటల వలన ప్రజలలో విజయము సాధించినను అల్లాహ్ తఆలా ఆస్థానములో అతనికి గౌరవము లభించదు. అల్లాహ్ తఆలా ఆస్థానములో గౌరవము లభించని వ్యక్తి బాహ్యాముగా ఎంత గౌరవము పొందినను అతడు పోగొట్టుకున్నాడు తప్ప ఏమియును పొందలేదు. తుదకు ఒక రోజు అతడు అవమానాకి గురి అగును.

వారు (ర) మరల ఈ విధముగా తెల్పిరి: కనుక ఇహ పరలోక కార్యములలో సదా సత్యమునే అవలంభించుము. అల్లాహ్ తఆలా కొరకు నష్టపోయిన వ్యక్తి వాస్తవానికి లాభము పొందును. దీని గురించి ఒక ప్రాథమిక సూత్రమును కూడ వారు తెలిపిరి. ఏ సత్యముతో అల్లాహ్ తఆలా యున్నాడో, దేనిని అల్లాహ్ తఆలా సత్యముగా భావించుచున్నాడో దానిని అల్లాహ్ తఆలా ఆచరణాత్మకముగా నిరూపించును. ఇందుకు వాగ్దానము లేదా ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. కాని ఒకవేళ అల్లాహ్ తఆలా ప్రకటించుకొమ్మని కోరినచో ప్రకటించుకోవలసి యుండును. ఒకరు అల్లాహ్ తఆలా ఇష్టానుసారము అల్లాహ్ తఆలా తరపున పని చేయుచున్నాడా లేదా అని పరిశీలించుటకు అల్లాహ్ తఆలా సహాయములతో పరిశీలించవలెను. ప్రకటించమని అల్లాహ్ తఆలా వారిని ఆదేశించినప్పుడు నేనే మస్లిహ్ మౌవూద్‌నని వారు ప్రకటించుకొనిరి. ఈ ప్రకటన వలన ఒకవైపు అహ్మదీయులు ఆనందించగా, మరోవైపు తిరస్కృతులు విమర్శలు చేయడం ప్రారంభించిరి. చివరికి 1945 నాటి వార్షిక సభలో 27 డిసంబర్ తేదీ నాటి ఉపన్యాసములో వారు మౌల్వీ ముహమ్మద్ అలీ వాక్యముపై ఇట్లనిరి:

“ నేను ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించినప్పడు మౌల్వీ సనావుల్లాహ్ గారు విమర్శించినట్లే మౌల్వీ ముహమ్మద్ అలి గారు కూడ విమర్శించసాగిరి. నేను స్వప్నము లేదా దైవవాణిని వినిపిస్తాను. అల్లాహ్ తఆలా సంజ్ఞ చేసినప్పడు ప్రకటిస్తాను. కాని మౌల్వీ ముహమ్మద్ అలి గారు పోటీగా స్వప్నము లేదా దైవవాణి ప్రవేశపెట్టరు, పెట్టలేరు కూడ. ఎందుకనగా 30 సంవత్సరాల పురాతన కాలం నాటి ఒక దైవవాణిని వారు ప్రవేశ పెట్టిరి. కాని అది కూడా సత్యమైనది కాదని క్రీయాత్మక రూపంలో తెలిసినది. కావున అది దైవవాణి కానప్పడు దానిని దైవవాణి అని ఎలా ప్రకటించగలరు. వారి వద్ద విమర్శలు తప్ప మరేమియును లేవు. వారు విమర్శలు కూడ చేయనిచో పోటీ ఎలా పడగలరు. హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ మూసా, హజ్రత్ ఈసా శత్రువులు కూడ వారిపై అవతరించునవి దైవవాణి కాదని వారిని తిరస్కరించ లేదు. ఎందుకనగా వారి కంటే ముందు ప్రవక్తలకు కూడ దైవవాణి అందినది. వారీ విషయమును విశ్వసించేవారు. కనుక ఈ ప్రవక్తలను నిరాకరించే వారు దైవవాణి అనే ఒక పరంపర యున్నదని మేము ఎలా నమ్మగలమని నిరాకరించ లేరు. తమ మాటను సరియైనదని నిరూపించుకొనుటకు, ఆయా ప్రవక్తలను ఎదురించుటకు వారి దైవవాణి కల్పితమని అనేవారు. అదే విధముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణులను కూడ మక్కా వాసులు స్వయం కల్పితాలని ప్రచారం చేసేవారు. నవూజ్ బిల్లాహ్ ఒకవేళ క్రైస్తవుల, యూదుల ప్రకారం రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణులు స్వయం కల్పితాలే అయినచో అల్లాహ్ తాలా తన పౌరుషంను చూపించుతూ క్రైస్తవులపైనా, యూదులపైనా దైవవాణిని అవతరింపజేసి అసత్యాన్ని బయట పెట్టవలసినది. కాని అల్లాహ్ తాలా వారికి దైవవాణి అనే అదృష్టమును అనుగ్రహించ లేదు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారు సత్యవంతులే అని నిరూపించుటకు మరియు వారి (స) శత్రువులు క్రైస్తవులు, యూదులు అసత్యవంతులు అనుటకు ఈ ఒక్క ఆధారం చాలును. ఇదే విధముగా నా దైవవాణీలు అసత్యమని నేడు మౌల్వీ ముహమ్మద్ అలి గారంటున్నారు. కాని అల్లాహ్ తఆలా వారికి సత్య దైవవాణీలు ఎందుకు అందించడం లేదు ? తద్వారా మౌల్వీగారు సత్యులని నేను అసత్యుడని స్పష్టమైపోవును కదా! ”

వారిట్లనిరి: “ ఒక వ్యక్తి రాత్రింబవళ్లు అల్లాహ్ తఆలా ప్రాణులను మార్గభ్రష్టులను చేయుచున్నాడు, రాత్రింబవళ్లు అతని దాసులను మోసము చేసి తప్ప దారి పట్టించుచున్నారు. అయినను అల్లాహ్ తఆలాకు పౌరుషం రాకపోవడం ఆశ్చర్యము కలిగించుచున్నది. మౌల్వీ గారు నిశ్చయముగా అల్లాహ్ తఆలా సామీప్యము నుండి చాలా దూరమున్నారని అల్లాహ్ తఆలాకు స్పష్టముగా తెలిసినందుకే అతనికి పౌరుషం రావడం లేదు. అందుకే అల్లాహ్ తఆలా వారికి దైవవాణి అందించడం లేదు. వాస్తవముగా సత్యమును మొదటి నుండే నిరాకరింతురు. ఈ పరంపర ఆది నుండే కొనసాగుచున్నది, ఇక ముందు కూడ కొనసాగును” అనగా సత్యానికి భిన్నముగా వ్యతిరేకుల వ్యతిరేకత. (అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పట 240-241)

కావున గుర్తుంచుకోవలసిన అంశం ఏమిటనగా, ఆరోపణలు చేయువారు ఎల్లప్పడు ఆరోపణలు చేస్తూనే ఉంటారు. కాని దానిని ఖండించుటకు వారు ఎలాంటి ఆధారమును ప్రవేశపెట్టలేక పోవుదురు. అంతేగాకా వారు అల్లాహ్ తాలాను సాక్ష్యముగా నిలబెట్టి తమ సత్య స్వప్నములను, తమ దైవవాణులను మాత్రం ప్రవేశ పెట్టరు. ఎందుకనగా వారు పట్టుబడుదురనే భయం వారికి కల్గును.

నేను ఇప్పడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారి కొన్ని దైవవాణీలను, సత్యస్వప్నములను ప్రస్తావించెదను. తాను

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారమందించుటకు హజ్రత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినంత పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్ము రక్షింపుము. (అని ప్రార్థింతురు.)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించిన సందర్భమున వారు వీటిని ప్రస్తావించిరి.

వారిట్లనిరి: " ప్రథమ విషయం ఏమిటనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జీవిత కాలములోనే ఈ పదవిని గూర్చిన సంజ్ఞ ఒకటి ఒక దైవవాణి ద్వార నాకు అందినది. ఆ దైవవాణిని నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వినిపించితిని. దానిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవవాణీల కాపీలో వ్రాసుకొనిరి. నేను మీకు ఆ దైవవాణిని గూర్చి అనేక సందర్భాలలో పదే పదే వినిపించాను. గతములో నేను ఆ దైవవాణిని కేవలం ఖిలాఫత్ గురించి మాత్రమేనని భావించేవాడిని. కాని అల్లాహ్ తఆలా తరపున నాకు లభించబోవు నా ఈ పదవిని గురించి ఈ దైవవాణిలో సంజ్ఞ గలదని ఇప్పుడు నాకు ఆలోచన కలుగుచున్నది. ఆ దైవవాణిలో إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ఇట్లు గలదు. అనగా నిశ్చయముగా అల్లాహ్ తఆలా నీ అనుచరులకు నీ వ్యతిరేకులపై ప్రళయ దినము వరకు విజయమందించును. ఈ భవిష్యవాణి పూర్తి అయ్యే విధానము గురించి ఇందులో సంజ్ఞ గలదు. ఎందుకనగా ఈ దైవవాణి హజ్రత్ మసీహ్ నాస్రిపై కూడ అవతరించబడినది. ఈ విషయమును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ ప్రస్తావించబడినది. కాని అక్కడ وَجَاعِلُ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ అనే అక్షరములు గలవు. (ఆలే ఇమ్రాన్ :56) కాని إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ఇక్కడ మాత్రం ఈ విధముగా గలదు. ఇందుకు గల కారణమేమనగా మూస్వీ పరంపరలో చివరి ప్రవక్తగా హజ్రత్ మసీహ్ నాస్రి వాగ్దానం చేసిరి. ఇటువంటి వాగ్దానంను గుర్చి ప్రజలు మొదట వ్యతిరేకతను వ్యక్తపరుస్తారు. చాలా కాలము తరువాత ఆ ప్రవక్తను వారు విశ్వసించుతారు. కాని ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి గల వ్యక్తిని అల్లాహ్ తఆలా మొదట ఖలీఫాను చేయదలచెను. ఖలీఫాకు వెంటనే సిద్ధమైన జమాఅత్ లభిస్తుంది. అందుకే ఇక్కడ جَاعِلُ الَّذِينَ అను భాగము అవసరం లేదు. అందుకే హజ్రత్ మసీహ్ ప్రవక్తుత్వం లాంటి వాగ్దానం చేసిన వ్యక్తిని ప్రజలు ముందుగా అసత్యవంతుడవు అని తిరస్కరిస్తారు. ఒకవేళ హజ్రత్ అబుబాకర్ (ర) లాంటి స్వభావం గలవారు ఎవరైన ఉన్నచో వారి విషయం వేరు. కాని వాస్తవానికి ఒక వ్యక్తి పై విధముగా ప్రవక్తుత్వపు వాగ్దానం చేసినచో అతనిని ప్రపంచమంతయు నీవు అసత్యవంతుడవని తిరస్కరిస్తుంది. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వంటి వారి జీవితమును చూసినను ప్రారంభములో కేవలం ముగ్గురు మాత్రమే విశ్వసించినట్లు మనకు తెలుస్తుంది. కాని ఖలీఫాను మాత్రం మొదటి రోజే ఒక సమాజం స్వీకరిస్తుంది. కనుక إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ చెప్పి అల్లాహ్ తఆలా ఒక రోజు నీకు సిద్ధమైన జమాఅత్ లభించును, అనంతరం ఆ జమాఅత్ సంబంధమును నీతో దృఢపరచుచు పోవును. తుదకు ఒక రోజు ఆ జమాఅత్ నీకు ప్రతిరూపముగా మారును. కొందరు నీకు వ్యతిరేకులుగా కూడ మారుదురు. కాని నీ బైఅత్ చేయు వారికి నీ తిరస్కృతులపై ప్రళయ దినము వరకు విజయమందించును. నీవు ఇమామ్ కాగానే ఈ విజయము మొదలగును. అందుకే ఇచట ప్రజలు ఎప్పుడు విశ్వాసం తీసుకవస్తారా? అని ఎదురు చూడవలసిన అవసరం లేదని లేదా ప్రజలు ఎప్పుడు తిరస్కారిస్తారు?, ఎప్పుడు ఫత్వాలు జారి చేస్తారు?, ఎప్పుడు హేళన చేస్తారు?, ఎప్పుడు కించపరుచుతారు? అంతమొందించుటకు, నాశనం చేయుటకు ఎప్పుడు ప్రయత్నం చేస్తారు?, అంతేగాకా ప్రపంచములో ఒక కోణం నుండి మరో కోణం వరకు వ్యతిరేకత ఎప్పుడు ప్రారంభమవునని ఎదురు చూడవలసిన అవసరం నీకు లేదని పైగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా సిద్ధపర్చిన జమాఅత్‌ను నీకు తప్పక అందించును అని తెల్పుటకే جَاعِلُ الَّذِينَ اتَّبَعُوكَ భాగంను పేర్కొన లేదు. ఈ జమాఅత్ నీకు అప్పగించబడిన రోజు నుండే నిన్ను విశ్వసించేవారికి నీ వ్యతిరేకులపై విజయము మొదలగును."

మరల వారిట్లు తెల్పిరి: "కనుక ఇలాగే జరిగినట్లు మీరు చూడవచ్చును. హజ్రత్ మసీహ్ నాస్రి అలైహిస్సలాం జమాఅత్‌నకు 3 వందల సం॥ల తరువాత విజయము లభించినది. కాని ఖిలాఫత్ కొరకు నన్ను అల్లాహ్ తఆలా నిలబెట్టిన కొన్ని వారములలోపే నాకు వ్యతిరేకంగా నిలబడిన, నా పదవిని తిరస్కరించుచున్న వారు అనగా పైఘామీయులపై నాకు, నా అనుచరులకు విజయమందించడం మొదలు పెట్టెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ విజయము దిన దినము పెరుగుచున్నది. ఒక స్వప్నమును నమ్ముకున్నారని తనకు తానుగా ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటన చేసినాడని పైఘామీయులు అంటున్నారు. కాని వారు మాత్రం ఒక స్వప్నంను ఆధారం చేసుకున్నారు. వాస్తవానికి అది స్వప్నము కాదు. ఎందుకనగా అందులో అక్షరములు కూడ గలవు. కాని నేను పైన వ్రాసిన దైవవాణి 40 సం॥లు పాతది. నేనొక జమాఅత్‌నకు ఇమామ్ అగుతానని అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. కొంత భాగము నన్ను వ్యతిరేకించును. కాని అధికులు నా వెంట యుందురు. ఖిలాఫత్‌తో ముడిపడియున్న వారికి అల్లాహ్ తఆలా ప్రళయ దినము వరకు ఇతరులపై విజయమందించును. నిన్ను విశ్వసించు వారికి నిన్ను తిరస్కరించు వారిపై ప్రళయ దినము వరకు అల్లాహ్ తాలా విజయము నందించును అనే దైవవాణిలో ఒక రోజు ప్రవక్తల అనగా మసీహ్ నాస్రి, ముహమ్మదీయ మసీహ్ నామము పరోక్షముగా నాకు లభించుననే వార్త గలదు. ఎందుకనగా ఖలీఫా సమాజం అతని జీవిత చివరి క్షణం వరకు వారిని వెన్నంటి యుండును. మరణించిన తరువాత కేవలం ప్రవక్తల లేదా వారి ఛాయరూపుల జమాఅత్ మాత్రమే కొనసాగును. ఇదే విధముగా كفروا అక్షరములు కూడ ఖిలాఫత్ తరువాత నాకొక పదవి లభించును, అది ప్రవక్తల ఛాయరూపముగా యుండునని ఇందులో సంజ్ఞ గలదు. سُبْحَانَ اللَّهِ لَا يُسْئَلُ عَمَّا يَفْعَلُ " (అల్లాహ్ పవిత్రుడు. అతను చేసిన దాని గురించి అతన్నెవరు ప్రశ్నించలేరు.)

( ఖుత్బాతే మహమూద్ సంపుటి 25, పుట 87-89)

మరల వారిట్లనిరి. " రెండవ సత్యస్వప్నము నాకిట్లు కలిగెను. ఈ స్వప్నంను కూడ నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జీవితములోనే చూచితిని. అది కూడ ఈ పదవినే సూచించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం యుండే గది నుండి నేను బయటికి వచ్చుచున్నట్లు నేను స్వప్నంను చూచితిని. బయట వరండాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూర్చొని యున్నారు. అప్పడక్కడ ఒక వ్యక్తి ఇందులో కొంత నీకు మరి కొంత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొరకు గలదని తెల్పుచూ నాకొక పార్సల్ ఇచ్చెను. స్వప్నములోనే ఆ పార్సల్ పైన వ్రాసిన చిరునామా చూడగా అక్కడ కూడ నాకు రెండు పేర్లు కనిపించుచున్నవి. చిరునామా ఇట్లు వ్రాసి యున్నది. ముహ్‌యుద్దీన్, ముయీనుద్దీన్. వారిట్లనిరి. వీటిలో ఒక పేరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిది, మరొకటి నాదని నేను స్వప్నములోనే ఊహించుకుంటున్నాను. అప్పుడు నేను బాలున్ని కనుక హజ్రత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి పేరు నేను వినలేదు. కేవలం ఔరంగజేబ్ పేరు ముహ్‌యుద్దీన్ అని నాకు తెలుసు. అందుకే ముహ్‌యుద్దీన్ అనగా నేను. భారత దేశములో ముయీనుద్దీన్ చిష్తి గారు ఒక గొప్ప సత్పురుషులుగా గడిచిరి. కనుక ముయీనుద్దీన్ అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అని భావించితిని. కాని ఆ తరువాత నాకు హజ్రత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి అనే ఒక గొప్ప సత్పురుషులు గడిచిరని తెలిసినది. అందుకే ధర్మమును సజీవము చేసిన ముహ్‌యుద్దీన్ అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అని, ధర్మమునకు సహకరించిన ముయీనుద్దీన్ నేనని భావించితిని. ధర్మమును జీవింపజేసినవారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం. ధర్మమునకు సహకరించిన వ్యక్తిని నేను. అనగా తల్లి బిడ్డకు జన్మనివ్వగా, మారు తల్లి పాలు త్రాగించునట్లు"

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 25, పుట 89-90)

మరల వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతిచెందిన తరువాత ఇదే తరహాలో నాకందిన మూడవ దైవవాణి ఇట్లు గలదు. اعْمَلُوا آلَ دَاوُودَ شُكْرًا (సబా:14) అనగా ఓ దావూద్ సంతానమా! అల్లాహ్


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచు అతని ఆదేశములను పాటించుము. ఈ దైవవాణి ద్వారా اِعْمَلُوْا అని తన ఇష్టము ప్రకారము పాటించాలని అల్లాహ్ తాలా మమ్ము ఆదేశించెను. దావూద్ సంతానమని పిలుస్తూ నన్ను హజ్రత్ సులెమాన్ అలైహిస్సలాంతో పోల్చెను. హజ్రత్ దావూద్ అలైహిస్సలాం తరువాత హజ్రత్ సులెమాన్ అలైహిస్సలాం ఖలీఫా అయిరి. వారు దావూద్ అలైహిస్సలాం కుమారులు కూడ".

మరల వారిట్లనిరి. నాకు గుర్తున్న విషయం ఏమిటనగా, ఈ దైవవాణి నాపై అవతరించినప్పుడు చాలా సమయం వరకు నాపై అవతరిస్తూనే ఉండెను. ఈ దైవవాణికి పూర్వమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమవదించిరి. నేను నా మిత్రులతో దీనిని ప్రస్తావించినప్పుడు వారు మృతి చెందినారనే విషయమును నేను మరచిపోయి వెంటనే పరుగెత్తికెళ్లి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఈ దైవవాణిని గూర్చి ప్రస్తావించాలనే తాపత్రయము నాకు కలిగినది."

( ఖుత్బాతే మహమూద్ సంపుటి 25, పుట 90)

మరల వారిట్లనిరి. "ఈ స్వప్నమును ధృవీకరించిన నాల్గవ సాక్ష్యము నాకందిన మరో సత్యస్వప్నములో గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైతుద్దుఆలో నేను కూర్చొని దుఆ చేయుచున్నట్లు చూచితిని. అకస్మాత్తుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇబ్రాహీమ్ అని నాకు తెలపబడెను. ఈ సమాజములో ఇంకా అనేక ఇబ్రాహీములు జన్మించెదరని నాకు తెలుపబడెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ కూడ ఇబ్రాహీమ్ అని, నేను కూడ ఇబ్రాహీమ్ అని నాకు తెలుపబడెను. అధమ్ ఒక చక్రవర్తి. వారు తన చక్రవర్తిత్వమును వీడి వేదాంతము వైపు తన శ్రద్ధను మరల్చుకొనిరి. కావున హజ్రత్ ఖలీఫా అవ్వల్ కూడ ఇబ్రాహీమ్ అధమ్ అని, నేను కూడ ఇబ్రాహీమ్ అని నాకు తెలుపబడెను."

( ఖుత్బాతే మహమూద్, సంపుటి 25, పుట 90)

మరల వారిట్లనిరి.

"దీని గురించి ఐదవ సాక్ష్యము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందక ముందు కొద్ది కాలము క్రితం అల్లాహ్ తఆలా తరపున నాకు లభించినది. నేనొకసారి స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక గంట మ్రోగినది. రాగి కటోరాకు మరో వస్తువు తగిలినప్పుడు ఏర్పడే శబ్దము వలే టన్ అను ధ్వని వచ్చినది. కాని అది ఎంతో మధుర, మనోహరమైనదై యుండెననగా ప్రపంచ సంగీతములోని ఆనందము మొత్తం అందులో నింపబడినట్లు అనిపించెను. ఈ ధ్వని పెరుగుచు క్రమేణ వాతావరణమంతా వ్యాపించి ఒక రూపము దాల్చుకున్నది. అనంతరం ఆ రూపముతో ఒక చిత్రము ఏర్పడినది. అదొక అతి సుందరమైన వ్యక్తిది. అనంతర ఆ చిత్రము కదలడం మొదలయ్యెను. కొద్ది సమయము తరువాత ఆ వ్యక్తి ఎగిరి నా ముందుకు వచ్చెను. వారొక దేవదూత అని నేను వారి గురించి భావించితతిని. నేను ఫాతిహా అధ్యాయము నేర్పుతాను నా వద్దకు రమ్ము అని అతడు నాతో అనెను. అతడు నాకు ఫాతిహా అధ్యాయము నేర్పడం మొదలు పెట్టెను. اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ విశ్లేషణ మొదలు పెట్టే ముందు నేటి వరకు గడిచిన విశ్లేషకులు مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ వరకు వ్రాశారు. కాని నేను నీకు దీని తరువాతి విశ్లేషణ నేర్పించుచున్నానని అతడనెను. ఫాతిహా విశ్లేషణ మొత్తం అతడు నాకు నేర్పెను. నేను నిద్ర లేవగా స్వప్నములో ఆ దేవదూత నేర్పిన కొన్ని విషయములు నాకు గర్తుండెను. కాని నేను వాటిని వ్రాసుకోలేదు. తరువాత నేను వాటిని మరచిపోయాను. ఉదయం నా స్వప్నము గురించి నేను హజ్రత్ ఖలీఫా అవ్వల్‌కు తెలుపుచూ నిద్ర లేవగానే దేవదూత నాకు నేర్పిన కొన్ని విషయములు గుర్తుండెను. కాని ఉదయం నాకు గుర్తు లేవని నేను మరచిపోయానని కూడ తెలిపినాను. నీవు ఇంత విద్యను వృధా చేసినావు, వాటిని నీవు వ్రాసుకోవలసినదని హజ్రత్ ఖలీఫా అవ్వల్ కోపగించుకొనిరి. ఆ రోజు తరువాత నేటి వరకు ఫాతిహా అధ్యాయము గురించి నాకు అల్లాహ్ తఆలా సదా క్రొత్త విషయములు నేర్పుచున్నాడు. ఆ స్వప్నం తరువాత నేడు కూడ నేను జమాఅత్ సంస్కరణ మరియు ఇస్లాం పటిష్టతకు ఏదేని కార్యచరణను తలపెట్ట దలచినచో అల్లాహ్ తాలా ఫాతిహా అధ్యాయము నుండియే నాకు ఎంతో విశ్లేషణాత్మకమైన కార్యచరణను అందించును. దానిని అనుసరించినచో ఇస్లాం ఎంతగా అభివృద్ధి చెందుననగా శత్రువులు ఈర్ష్య చెందుతూ ఒకింత ఆశ్చర్యమును వ్యక్త పర్చెదరు. అంతేగాకా ఇస్లాం సాంప్రదాయమును పొగడకుండా ఉండలేని పరిస్థితి వారికి వచ్చును. ఈ కార్యచరణను అనుసరించినచో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కాలంలో ఇస్లాం వ్యవస్థను, ఇస్లాం సాంప్రదాయమును అర్థం చేసుకొనుటలో ముసల్మానులు చేసిన తప్పిదములన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహము వలన తప్పకుండా దూరమవును. ఇవన్నియు అల్లాహ్ తాలా నాకు కేవలం ఫాతిహా అధ్యాయము నుండే నేర్పించెను. ఈ స్వప్న అసలు భావమేమనగా నా అంతర శక్తులలోనే ఫాతిహా విద్య ప్రత్యేకముగా ఖుర్‌ఆన్ భావము సాధారణంగా పెట్టబడెను. అది సమయానుసారము అంతర దైవవాణి ద్వారా వెలువడుచుండును."

( ఖుత్బాతే మహమూద్ సంపూటి 25, పుట 90-92)

వారు మరల ఇట్లు తెల్పిరి: జమాఅత్‌లో విభేదము ఏర్పడినప్పుడు لَنُمَزِّقَنَّهُمۡ మేము వారిని ముక్కలు ముక్కలుగా చేయుదుమని అల్లాహ్ తఆలా నాకు దైవవాణి చేసి చెప్పెను. అప్పడు వారు తమను తాము 95 శాతం అని సంకలు కొట్టుకునేవారు. కానిప్పడు ఈ భవిష్యవాణి ప్రకారము అల్లాహ్ తఆలా వారిని ముక్కలు ముక్కలు చేశాడు. ఖ్వాజా కమాలుద్దీన్ గారు తమ మరణము కంటే ముందు మా గురించి మిర్జా మహ్‌మూద్ ప్రచురించిన భవిష్యవాణి మొత్తం పూర్తి అయినది, మేము వాస్తవముగా ముక్కలు ముక్కలైనామని వ్రాసిరి.

మరల వారిట్లనిరి.

"ముస్లేహ్ మౌవూద్ అల్లాహ్ తఆలా ఆత్మతో సత్కరించుబడుదురను ఈ భవిష్యవాణిని అల్లాహ్ తఆలా తన పరోక్షమున తెలిపి అనేకసార్లు పూర్తి చేశాడు. అల్లాహ్ తఆలా నా ద్వారా పూర్తి చేసిన సంకేతములివి." ఈ భవిష్యవాణి చాలా పెద్దది.

రాబోవు రోజులలో ఈ భవిష్యవాణి గురించి సభలు కూడ జరుగును. ఎమ్.టి.ఏ. కార్యక్రమాలు కూడ ప్రసారమగును. జమాఅత్ సభ్యులు అధికాధికముగా ఇందులో పాల్గొనవలెను. తద్వారా ఈ భవిష్యవాణి గురించి లోతైన అవగాహన కలుగును. ఈ బవిష్యవాణిలో అనేక సంకేతములు గలవు. అవి చాలా గొప్పగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ద్వారా పూర్తి అయినవి.

☆☆☆☆☆


Fazal Homeo Clinic

Dr.K.Mahboob Saheb Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

(2 వ పేజి తరువాత చదువగలరు)

ప్రపంచమునకు తెలియజేసెను. తమ అనుయాయులను కూడ అల్లాహ్ యొక్క ఈ వరముల ప్రాప్తికి ప్రయత్నించుమని ప్రోత్సహించెను. ఒక ముస్లిం ఐదు పర్యాయములు అల్లాహ్‌తో ఇట్లు ప్రార్థించును. **"ఇహిదిన స్సిరాతల్ ముస్తకీమ్ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం"** ఓ అల్లాహ్! మాకు సత్పదము చూపుము. అది కూడ నీవు వరములు అవతరంపజేసిన వారి మార్గము. తెలుసుకొనుము.అనగా పూర్వపు ప్రవక్తలు, ఇతని ఈ యాచన శాశ్వితముగా వ్యర్ధమయ్యేనా? ఇది సాధ్యమేనా? అల్లాహ్ పూర్వపు ప్రవక్తల కొరకు తెరిచిన మార్గమును తెరువడా? పూర్వపు ప్రవక్తలతో మాట్లడినట్లు ఇప్పుడు ఎవ్వరితోను మాట్లడడా? ఇది సంభవమేనా? ఇలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ముస్లిముల హృదయాలలో పేరుకొని పోయిన భావాలను దూరము చేసెను. ప్రతి అహ్మదీయుడని కాదుగాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉద్దేశమును పూర్తిగా అర్ధము చేసుకొనిన వాడు కర్తవ్యముగా గాక అల్లాహ్‌తో ఏదో ఒకటి పొందుటకు, ఒక నవీన సంబంధము ఏర్పరుచు కొనుటకు ప్రార్దన చేయును. ఇట్టివాని ప్రార్దన, ఇతరుల ప్రార్దన సమానము కాదని తెలిసిపోవునని నేను చెప్పకమానను. అల్లాహ్‌తో సంబంధము ఏర్పరుచుకొను విషయములో వీరు ఇది కూడ తెల్పిరి. నా వాగ్దానాలను నమ్ముటకు అల్లాహ్ చాలా నిదర్శనములను చూపెను. నా నిదర్శనములను గూర్చి ఆలోచించుమని నేను అనను. కాని మీ అవసరము లేదనిగాని, మా తెలివి తప్పుడు నిర్ణయము చేయు అవకాశము లేదని మీరు భావించినచో మీరు నావిషయంలో అల్లాహ్‌తో ప్రార్దించుము. ఇతడు సత్యవాది అయినచో మాకు మార్గము , అసత్యవాది అయినచో మమ్ము ఇతనినుండి దూరము చేయుమని మార్గదర్శనమును యాచించుము. ఎవరైనను నిర్మల హృదయముతో పక్షపాత రహితముగా కొన్ని రోజులు ఈవిధమైన ప్రార్దన చేసినచో అల్లాహ్ తప్పక అతనికి సత్యమును తెల్పి మార్గదర్శనము చేయును. ఇలాంటి ప్రయత్నములు చేసి అల్లాహ్‌తో జ్ఞానము పొందినవారు వందలు, వేలసంఖ్యలో గలరు. ఇదొక గొప్ప నిదర్శనము. మానవుడు తమ నిర్ణయంలో తప్పుచేయగలడు కాని అల్లాహ్ తమ మార్గదర్శనములో తప్పుచేయలేడు గదా! తన సత్యమును గుర్తెరుగుటకు ఈవిధమైన నిర్ణయ పద్దతిని, ప్రవేశపెట్టు ఆవ్యక్తికి తన సత్యముపై ఎంత నమ్మకము గలదో ఊహించుము. ఒక అసత్యవాది తనను గూర్చి అల్లాహ్‌తో అడుగుమని అనగలడా! ఒక అసత్యవాది ఈవిధమైన నిర్ణయము అతనివైపే అగునని భావించగలడా? అల్లాహ్‌వైపు నుండి కానిచో ఇట్టి నిర్ణయపద్దతిని అవలంభించినచో తనకు విరుద్దముగా తానే డిగ్రి జారిచేయువాడగును. తనకాళ్ళపై తానే గొడ్డలి వేసుకొనిన వాడగును కదా! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఎల్లప్పుడు ప్రపంచము ముందు "నేను వేల సంఖ్యలో నిదర్శనములు చూపించగలను ఈ నిదర్శనములు మిమ్ములను తృప్తిపరచనిచో నావిషయమును, నావ్యతిరేకుల విషయములను వదిలివేసి, నేను సత్యవాదినో, అసత్యవాదినో అల్లాహ్ సన్నిధిలో యాచించుము. అల్లాహ్ నన్ను అసత్యవాది అనినచో నిస్సందేహముగా నేను అసత్యవాదినే. కాని అల్లాహ్ నన్ను సత్యవాది అని నిర్ణయించినచో నన్ను మీరు స్వీకరించుటకు బదులు నిరాకరించుటకు కారణమేమి?

ఓ సోదరులారా! సరియగు నిర్ణయపద్దతిదే. వేలసంఖ్యలో దీనినుండి లాభము పొందిరి. ఈ నిర్ణయపద్దతిని అవలంభించు వారందరు దీనిని నుండి లాభము పొందగలరు. వీరు భావించు ప్రపంచము కన్న ధర్మ ప్రాధాన్యత వివేకము ఈనిర్ణయ పద్దతినందు గలదు. ప్రపంచ వస్తువులు చూపించుటకు కన్నులు, అర్దము చేసుకొనుటకు తెలివి, వస్తువులను చూపించుటకు సూర్యుడు, నక్షత్రములు పుట్టించిన అల్లాహ్, ఆధ్యాత్మిక మార్గదర్శనము చూపుటకు ఏదేని మార్గము నిర్ణయించక పోవడం సంభవమా? అనివారు పలికిరి. నిశ్చయముగా ఎవరైనను అతనిని ఆధ్యాత్మిక వస్తువులను చూచు కోరికను వెల్లడించినచో అల్లాహ్ అతని కొరకు మార్గమును చూపును. అతడు స్వయముగా పవిత్ర ఖురాన్ నందు ఇట్లునుడివెను. **"వల్లజీన జాహదూ ఫీన ల నహదియన్నహుం సుబులునా"** ఎవరైతె మమ్ములను కలుచుటకు ప్రయత్నించుదురో వారికి మేము తప్పక మార్గము చూపెదము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధర్మముకు ప్రపంచము కంటే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చు పద్దతిని, తమ సంఘమునకే గాక తమను నిరాకరించువారికి కూడ చూపెను. మన అల్లాహ్ జీవము గలవాడు. ప్రపంచ ధర్మసంబంధములైన కార్యములన్ని అతడే నడుపుతాడు. అతనితో ఎక్కువ సంబంధమును ఏర్పరుచుకొని, అతని సామీప్యమును చేరుట ఒక నిష్ఠాపరుని కర్తవ్యము. మార్గదర్శనము పొందని వాడు అల్లాహ్‌తోనే సహాయము, జ్ఞానము పొంది సత్యమును కనుగొనుట అనివార్యము. ప్రపంచమును సంస్కరించుట, మానవులందరిని అల్లాహ్ సన్నిధికి చేర్చుట, అల్లాహ్ కలయికతో నిరాశచెందిన వారి హృదయాలలో అతని కలయిక నమ్మకమును కల్గించుట, మూసా, ఏసుకీస్తు ఇతర ప్రవక్తల కాలమునందు జీవించు మానవుల విధానమును తెల్పుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కార్యము, సందేశము.

ఓ సోదరులారా! ప్రాచీన గ్రంధములు చదివి చూడుము. తమ పూర్వికుల చరిత్ర చదివిచూడుము. వారి జీవితములు ప్రపంచకాంక్షలు గలవిగా నుండెనా ! వారి కార్యములు కేవలం ప్రపంచ యుక్తులతోనే నడిచెనా? అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు దివారాత్రులు ఏడ్చేవారు. కృతార్దులగువారు. అల్లాహ్ మహిమలకు, సంకేతములకు భాగస్వాములగువారు. ఈ జీవితమే వారికి ఒక ప్రత్యేకత నొసంగెను. కాని ఈకాలమునందు హిందువులు, క్రైస్తవులు, ఇతర జాతులకంటే ముస్లిములకు గల ప్రాముఖ్యత ఏమి? ఎట్టి ప్రత్యేకత లభించనిచో ఇస్లాం అవసరమేమి? ప్రత్యేకత గలదు. ఇది నిజము. కాని ముస్లిములు దానిని విస్మరించిరి. ఆ ప్రత్యేకత ఏమనగా ఇస్లాం నందు అల్లాహ్ సందేశము సదా వచ్చుచుండును. అల్లాహ్‌తో నేరుగా సంబంధము ఏర్పరుచుకొనవచ్చును. రసూలే కరీం సల్లల్లాహ్ అలైహి వసల్లం శుభములనగా ఇదేగదా! వారి శుభములనగా బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులగుట కాదుగదా! ఒక క్రైస్తవుడు బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులవడం లేదా? వారి శుభములనగా మనము ఒక పెద్ద పరిశ్రమను స్థాపించి నడపడం కూడ కాదుగదా? నేడు క్రైస్తవులు, హిందువులు, సిక్కులు ఇట్టి పరిశ్రమలు స్థాపించడంలేదా? నడపడంలేదా? మనము ఒక గొప్ప వ్యాపార సంస్థను స్థాపించి ఇతర దేశాలకు వ్యాపార వస్తువులను పంపుట కూడ కాదుగదా? ఇవి హిందువులు, క్రైస్తవులు, యూదులు కూడ చేయడం లేదా? రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభములనగా మానవుడు వారి ద్వారా నేరుగా అల్లాహ్‌తో సంబంధము ఏర్పరుచుకొనుట, మానవుని హృదయము అల్లాహ్ చూడుట, అతని ఆత్మ వీరి ఆత్మతో ఏకమగుట, అతడు అతని మృధుమదురమైన సందేశమును వినుట. అతని కొరకు అల్లాహ్ తాజా సంకేతము, సూక్తులు బహిర్గమగుట మాత్రమే. ఎవరు ఇవి హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వమును అంగీకరించనిదే ప్రపంచము నందు పొందలేడు. ఈ విషయము నందే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుయాయులు ఇతర జాతుల కంటే ఉత్తములు. ఈవైపే హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం ముస్లిముల శ్రద్దను మళ్ళించిరి. కనుమరుగైన ఈ ముత్యమును అల్లాహ్ నాకిచ్చెనని, పనికి రాదని విడిచిన ఈ సంపత్తును నాకు ప్రసాధించెనని, ఇదంతయు నాకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా, వారి విధేయతను అనుసరించడం వలనే లభించినదని, నాకీస్థానము కూడ వారి శుభములే కలిగించినవని, తనను నిరాకరించు వారి ముందు ప్రకటించెను. ఇవిగాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేకములైన గొప్ప కార్యములు చేసెను. కాని అవన్నియు ద్వితియ స్థానమును ఆక్రమించు కార్యములు , కాని ధర్మమునకు లౌకికముపై ఉత్తమ స్థానము కల్పించుట, లౌకికముపై ఆధ్యాత్మిక విజయము కల్గించు కార్యములే అసలైన కార్యములు. నిశ్చయముగా ఈ మార్గము ద్వారనే ఇస్లామ్ ఇతర ధర్మములపై విజయము సాధించును.

**(అహ్మదియ్య సందేశము పుట:22-28)** ☆☆☆



# జుమా ప్రసంగము

నేటి ప్రపంచ పరిస్థితులు అందరికి తెలిసినవే. నలు వైపుల పీడనము, మోసము రాజ్యమేలుచున్నది. ఇస్లాం వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితులకు ముస్లిములను బాధ్యులుగా చేయుచున్నవి. ఈ విషయమును నేను పలు సార్లు చర్చించాను. కొన్ని ముస్లిం వర్గములు, సంస్థలు ముస్లిం దేశాలలోనే కాకుండా ముస్లిమేతర దేశాలలో కూడ ఇస్లాం పేరున హింస, దౌర్జన్యమునకు పాల్పడుచున్న విషయం కూడ వాస్తవమే.

అహ్మదియ్య బోధన, ఆచరణ కేవలం ప్రేమానురాగము, సోదరభావము తప్ప మరేమియును కాదను విషయము మన గురించి తెలిసిన వారికి తెలుసు. కాని ముస్లిములను, ఇస్లాంన గురించి మీడియా చూపిన విధముగనే సాధారణ వ్యక్తులు మనలను కూడ చూస్తారు. కొన్ని దేశముల మతతత్వ సంస్థలు, పార్టీలు ఏ విషయమును వినుటకు సిద్ధముగా లేవు. ప్రతికూల ధోరణులు, ఆలోచనల ప్రకారమే ఆచరించుటకు పట్టుబట్టుచున్నవి. ఈ ప్రతికూల ధోరణులు తూర్పు జర్మనిలో, హాలేండ్‌లో కూడ ప్రారంభమైనవి.

మన వద్ద ప్రాపంచిక అధికారము లేదు, ప్రాపంచిక ధనము లేదు, నూనె బావుల వలన లభించే సంపధ లేదు. కాని ఒక వస్తువు గలదు. దీని వైపు ప్రతి అహ్మదీ అధిక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. అదేమనగా ప్రార్థనలు, దాన ధర్మములు, ఇస్తిఘ్ఫార్ ద్వారా అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుట. ఈ విషయములే అల్లాహ్ తఆలా కరుణను ఉద్రేకించును, తద్వారా మానవుడు అల్లాహ్ తఆలా శరణమును పొందును. ప్రార్థనల వైపు ప్రత్యేకించి నమాజ్ సల్పు విషయంను గూర్చి నేను గత జుమఅ ప్రసంగములోనే మార్గదర్శకాలను సూచించాను.

నేను పశ్చత్తాపము, దానములను ఆమోదిస్తానని అల్లాహ్ తఆలా తెలిపెను. కనుక మీరు పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్ వైపు దృష్టి సారించగలరు తద్వారా నేను మీ కష్టములను దూరము చేస్తాను, మీ ఆందోళనలను తొలగిస్తాను, మిమ్ములను నాకు దగ్గరగా చేసకుంటాను. మీ గత పాపములను క్షమిస్తాను, మీరు సరియైన దాసులగుదురు, మిమ్ములను కరుణిస్తాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

ప్రస్తుతం ఇవి చాలా చిన్న కష్టములే. కాని ప్రపంచము ఎటువైపు పరుగెత్తుచున్నదో, మానవుడు ఎలా హద్దులు దాటుచున్నడో, అల్లాహ్ తఆలాకు కోపము తెప్పించే పనులు ఎలా జరుగుచున్నవనగా మానవుడు స్వయాన తన వినాశనమును తానే కొనితెచ్చుకుంటున్నాడు. ఈ ప్రపంచము అల్లాహ్ తఆలాకు కోపము కలిగించుచున్నవి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించే వారు తమను తాము ఈ దుష్ప్రభావముల నుండి రక్షించుకొంటూ పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌పై అధిక దృష్టి సారించి ప్రపంచమునకు కూడ అల్లాహ్ జ్ఞానము ప్రసాదించాలని ప్రార్థన చేయవలెను.

దాన ధర్మముల వలన ఆపదలు తొలగిపోవునని అన్ని మతాలలో ఏకాభిప్రాయము గలదు. ఆపద గురించి అల్లాహ్ తఆలా ముందుగానే తెలిపినచో అది వయీద్ (హెచ్చరిక) గల భవిష్యవాణి అనబడును. దాన ధర్మములతో, పశ్చత్తాపముతో, అల్లాహ్ తఆలా వైపు దృష్టి సారించినచో హెచరిక గల బవిష్యవాణీలు తొలగిపోవును. ఒక లక్ష ఇరువై నాలుగు వేల మంది అవతారపురుషులు దాన ధర్మాల వలన కష్టాలు తిప్పిపోవుననే అభిప్రాయమును కల్గి యుండిరి.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 24 ఫిబ్రవరి 2017 (24 తబ్లీఘ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేటి ప్రపంచ పరిస్థితులు అందరికి తెలిసినవే. నలు వైపుల పీడనము, మోసము రాజ్యమేలుచున్నది. ఇస్లాం వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితులకు ముస్లిములను బాధ్యులుగా చేయుచున్నవి. ఈ విషయమును నేను పలు సార్లు చర్చించాను. కొన్ని ముస్లిం వర్గములు, సంస్థలు ముస్లిం దేశాలలోనే కాకుండా ముస్లిమేతర దేశాలలో కూడ ఇస్లాం పేరున హింస, దౌర్జన్యమునకు పాల్పడుచున్న విషయం కూడ వాస్తవమే. ఇస్లాం బోధనకు వీరి చర్యలకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారము ముస్లిములలో ఈ పరిస్థితులు పుట్టించబడినవి, పుట్టించబడుచున్న విషయము కూడ వాస్తవమే. తమ స్వార్థముల కొరకు ఇటువంటి శక్తులకు లొంగిపోయే స్వార్థపరులైన ముస్లిములు, దాంబికులే అధికంగా ఇస్లాంకు నష్టము కలిగించారు. ఏది ఏమైనప్పటికి ప్రపంచ స్థితులు చాలా క్లిష్టముగా మారినవి. కొందరు ముస్లిముల పొరపాటు చర్యల వలన ఇస్లాంను అపనిందకు గురి చేయు అవకాశము ముస్లిమేతర శక్తులకు లభిస్తున్నది. కనుక అహ్మదీ ముస్లిములమైన మనము కూడ ఇబ్బందికి గురగుచున్న విషయము విధితమే.

అహ్మదియ్య బోధన, ఆచరణ కేవలం ప్రేమానురాగము, సోదరభావము తప్ప మరేమియును కాదను విషయము మన గురించి తెలిసిన వారికి తెలుసు. కాని ముస్లిములను, ఇస్లాంన గురించి మీడియా చూపిన విధముగనే సాధారణ వ్యక్తులు మనలను కూడ చూస్తారు. కొన్ని దేశముల మతతత్వ సంస్థలు, పార్టీలు ఏ విషయమును వినుటకు సిద్ధముగా లేవు. ప్రతికూల ధోరణులు, ఆలోచనల ప్రకారమే ఆచరించుటకు పట్టుబట్టుచున్నవి. ఈ ప్రతికూల ధోరణులు తూర్పు జర్మనిలో, హాలేండ్‌లో కూడ ప్రారంభమైనవి. కొన్ని రోజుల తరువాత హాలేండ్‌లో ఎన్నికలు జరుగనున్నవి. అదే విధముగా నేడు యూరప్‌లోని ఇతర దేశములలో కూడ రైటెస్ట్ బలపడుచున్నవి. అమెరికా సంగతి అందరికి తెలిసినదే. అహ్మదీయులు ముస్లిములు అయినందుకే కాక అహ్మదీయులైనందుకు ముస్లిం దేశములలో కూడ ఈ బాధలను ఎదుర్కొంటున్నారు. ఇందుకు గల కారణము అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు వచ్చిన అవతారున్ని మనము విశ్వసించుటయే. పాకిస్తాన్‌లో క్రూరమైన చట్టము వలన మౌల్వీకు

పూర్తి స్వాతంత్రము గలదు. మౌల్వీల భయముతో న్యాయస్థానములు కూడ న్యాయము చేయలేక పోవుచున్నవి. కాని ఇప్పుడు వివిధ ద్వీపాలలో గల న్యాయస్థానములు ఈ పద్ధతలనే అవలంభిస్తూ, మౌల్వీల భయముతో తప్పుడు నిందలు మోపి అమాయక అహ్మదీయులను కారాగారములకు పంపుచున్నవి. అహ్మదీయులైనందున ప్రస్తుతం అక్కడ కూడ 16 మంది అహ్మదీయులు కారాగార శిక్ష అనుభవించుచున్నారు. ఇటువంటి స్థితిలో ఒక అహ్మదీయుడు ఏమి చేయవలెను?.

మన వద్ద ప్రాపంచిక అధికారము లేదు, ప్రాపంచిక ధనము లేదు, నూనె బావుల వలన లభించే సంపధ లేదు. కాని ఒక వస్తువు గలదు. దీని వైపు ప్రతి అహ్మదీ అధిక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. అదేమనగా ప్రార్థనలు, దాన ధర్మములు, ఇస్తిఘ్ఫార్ ద్వారా అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుట. ఈ విషయములే అల్లాహ్ తఆలా కరుణను ఉద్రేకించును, తద్వారా మానవుడు అల్లాహ్ తఆలా శరణమును పొందును. ప్రార్థనల వైపు ప్రత్యేకించి నమాజ్ సల్పు విషయంను గూర్చి నేను గత జుమఅ ప్రసంగములోనే మార్గదర్శకాలను సూచించాను. నేటి జుమా ప్రసంగములో దాన ధర్మము, పశ్చాత్తాపమును గూర్చి వివరించెదను. అల్లాహ్ తఆలా కరుణను పొందు మార్గములివి. మానవునిలో అనేక లోపాలు గలవు. కొన్ని సార్లు ప్రాపంచిక పనులలో నిమగ్నమై మనము మన ప్రార్థనల హక్కును కూడ చెల్లించము. ఏవేని వ్యక్తిగత సమస్యలు ఎదురైనచో దానము చేయవలెనను ఆలోచన కొంత వరకు కలుగును అంతే. ఏ సమస్య లేనిచో ఆ ఆలోచన కూడ రాదు. పశ్చాత్తాపము హక్కును చెల్లించుటకు కూడ శ్రద్ధ కలుగదు. ఒకవేళ మనము మన స్థితి గతులను పరిశీలించుకున్నచో మనము ఆ హక్కులను నెరవేర్చుడం లేదని మనకు అర్థమవును. అందుకే మనము అల్లాహ్ తఆలా శుభములను పొంద దలచినచో, అతని కరుణను ఉద్రేకించదలచినచో, శత్రువుల, వ్యతిరేకుల ప్రయత్నములను విఫలము చేయదలచినచో అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు, అతని క్షమాపణను పొందు మార్గముల వైపు మనము దృష్టి సారించవలసిన అవసరమున్నది.

నేను పశ్చత్తాపము, దానములను ఆమోదిస్తానని అల్లాహ్ తఆలా తెలిపెను. కనుక మీరు పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్ వైపు దృష్టి సారించగలరు తద్వారా నేను మీ కష్టములను దూరము చేస్తాను, మీ ఆందోళనలను తొలగిస్తాను, మిమ్ములను నాకు దగ్గరగా చేసకుంటాను. మీ గత పాపములను క్షమిస్తాను, మీరు సరియైన దాసులగుదురు, మిమ్ములను కరుణిస్తాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

اَلَمۡ یَعۡلَمُوۡۤا اَنَّ اللّٰہَ ہُوَ یَقۡبَلُ التَّوۡبَۃَ عَنۡ عِبَادِہٖ وَ یَاۡخُذُ الصَّدَقٰتِ وَ اَنَّ اللّٰہَ ہُوَ التَّوَّابُ الرَّحِیۡمُ

(అత్తౌబహ్:104) అనగా కేవలము అల్లాహ్‌యే తమ దాసుల క్షమాపణను మన్నించుచునని, దానములు స్వీకరించుచునని వారికి తెలియరాలేదా? క్షమాపణనలు స్వీకరించేవాడే అల్లాహ్ పరమకారుణ్యమూర్తి.

దుఆ, సద్ఖాల ప్రాముఖ్యతను, అనుబంధములను తెల్పుచుహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. "సద్ఖా అను పదము సిదిఖ్ నుండి వెలువడినది. ఎవరైనా అల్లాహ్ తఆలా మార్గములో దానమిచ్చినప్పుడు అతడు అల్లాహ్ తఆలాతో సత్యము, నిజమైన సంబంధము కలిగియున్నాడని తెలియును. దుఆ వలనే హృదయములో దుఃఖించు, రోదించూ స్థితి ఏర్పడును. దుఆలో ఒక త్యాగము గలదు. సత్యము, దుఆ అను రెండు విషయములు ఏర్పడినచో ఎంతో ఉపయోగకరమగును."

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 87-88)

కనుక ఇస్తిఘ్ఫార్ కూడ దుఆయే. మానవుడు తన పాపములను, తన బలహీనతలను జ్ఞప్తియందుంచుకొని దుఆ చేసినప్పుడు ఒక దుఃఖము, ఉద్రేకము ఏర్పడును, ఏర్పడవలెను. హృదయములో కూడ ఒక బాధ కల్గవలెను. కేవలం నోటితో అస్తఘ్ ఫిరుల్లాహ్, అస్తఘ్ఫిరుల్లాహ్ అంటూ శ్రద్ధను అల్లాహ్ వైపునకు కాకుండా మరోచోటుకు మళ్లించినచో దాని వలన ఏలాంటి లాభము చేకూరదు. అల్లాహ్ తఆలా దుఆలను వినును. ఇబ్బందికర పరిస్థితిలో అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు దానము లివ్వబడినప్పుడు అల్లాహ్ తఆలా వాటిని ఆమోదించును. ఇక ముందు నేను నా లోపముల నుండి దూరముండుటకు నా శక్తిమేర ప్రయత్నిస్తానని దాసులు ప్రతిజ్ఞ చేసినప్పుడు, దాసుడు అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు ప్రయత్నించినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకిట్లు శుభవార్తనందించెను. నా దాసులకిట్లు తెలుపుము. నా దాసుడు నా వైపు ఒక అడుగు నడిచి వచ్చినచో నేను అతని వైపు రెండు అడుగులు నడిచివస్తాను. నా దాసుడు వేగంగా నడిచి నా వైపు వచ్చినచో నేను పరుగెత్తుకుంటూ వస్తాను. (సహీ బుఖారి, కితాబుత్తోహీద్, బాబ్ యుహజ్జిర్ కుముల్లాహు నఫ్సి, హదీస్ 7405) వాస్తవానికి అల్లాహ్ తఆలా కరుణ అంతము కానిది.

మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా చాలా బిడియం గలవాడు. అనుగ్రహించువాడు, కరుణించువాడు. భక్తుడు అతని సన్నిదిలో చేతులు చాచి వేడుకొన్నప్పుడు ఉట్టి చేతులతో పంపుటకు సిగ్గు పడుతాడు.

( సునన్ అత్తిర్మిజీ, అబువాబు దావత్ హదీస్ సంఖ్య 3556)

భక్తులు కోరుకున్న విధముగా, వారు ఆశించిన విధముగా, అదే సమయంలో ఫలితాలు వెలువడాలని ఏమియు లేదు. కొన్ని సందర్భాలలో దైవ ఆంకాక్ష మెరకు కొంత కాలం తరువాత, మరో విధముగా వారి దుఆల దాన ధర్మముల ఫలితములు వెలువడును. కొన్ని సందర్భాలలో వెను వెంటనే ఫలితాలు వెలదుతుంటాయి.

అందుకే మన దుఆలను దేవుడు ఆలకించునని, దేవుడు పాశ్చత్తాపమును స్వీకరించునని, దాన ధర్మాలు స్వీకరించుచనని మనకు సంపూర్ణ విశ్వాసం ఉండవలెను. అనగా మానవుడు తన పాపముల నుండి పాశ్చాత్తమును కోరుకొనుచూ, ఇకపై అలాంటి తప్పులు, పాపములు చేయమని ప్రతిజ్ఞ చేసి, అందుకై పూర్తిగా ప్రయత్నించినచో అల్లాహ్ తాలా వాటిని స్వీకరించి అన్ని రకాల కష్టాలనుండి, ఇబ్బందుల నుండి దూరం చేయును.

మన హృదయాల స్థితి అల్లాహ్ తఆలాకు తెలుసు. అందుకే ప్రదర్శన నిమిత్తం చేసిన మన కర్మలను అతను ఆమోదించడు. అల్లాహ్ తఆలా ఎంత దయామయుడనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దానమిలిచ్చుటకు స్థోమతి లేనిచో మంచి మాటలను ఆచరించుట, చెడు విషయముల నుండి దూరముండుట వలన వారికి దానము చేసినట్లు పుణ్యము లభించును.

( బుఖారి కితాబుజ్జకాత్ హదీస్ 1445)

కఠిన పరిస్థితుల నుండి బయట పడుటకు ఒకే ఒక్క మార్గము గలదు. అనగా నిస్వార్థముగా తమ ప్రార్థనలను, తమ దుఆలను చేయుచు అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లవలెను, ఇస్తిఘ్ఫార్ వైపు అధిక దృష్టి సారించవలెను, దాన ధర్మముల వైపు శ్రద్ధ చూపవలెను.

సద్ఖా, ఇస్తిఘ్ఫార్ వాస్తవమును ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

పాపము అను కీటకము మానవుని రక్తములో కలిసియున్నది. కనుక దాని చికిత్స ఇస్తిఘ్ఫార్‌తోనే అగును. ఇస్తిఘ్ఫార్ అనగానేమిటి ? సంభవించిన పాపముల దుష్ఫలితాల నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! మానవునికి శక్తి యున్నను ఇంకా సంభవించనివి సంభవించకుండుట. ఆ పాపములు మనతో సంభవించకుండా లో లోపలే దహనమైపోవును గాక! ఈ సమయము చాలా భయపడవలసినది. అందుకే పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌లో నిమగ్నమగుము. తమ ఆత్మ పరిశీలన చేసుకొనుము. శిక్ష రాక ముందే దాన ధర్మముల చేసినచో శిక్షలు తప్పిపోవునని ప్రతి ధర్మము, వర్గము, గ్రంథములు గల వారు విశ్వసించుతారు. కాని శిక్ష అవతరించినచో ఆపలేరు. మీ వంతు రాకుండా అల్లాహ్ తఆలా మిమ్ములను రక్షించుటకు మీరు కూడ పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌లో నిమగ్నమగుము.

( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 299)

ప్రస్తుతం ఇవి చాలా చిన్న కష్టములే. కాని ప్రపంచము ఎటువైపు పరుగెత్తుచున్నదో, మానవుడు ఎలా హద్దులు దాటుచున్నడో, అల్లాహ్ తఆలాకు కోపము తెప్పించే పనులు ఎలా జరుగుచున్నవనగా మానవుడు స్వయాన తన వినాశనమును తానే కొనితెచ్చుకుంటున్నాడు. ఈ ప్రపంచము అల్లాహ్ తఆలాకు కోపము కలిగించుచున్నవి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించే వారు తమను తాము ఈ దుష్ప్రభావముల నుండి రక్షించుకొంటూ పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌పై అధిక దృష్టి సారించి ప్రపంచమునకు కూడ అల్లాహ్ జ్ఞానము ప్రసాదించాలని ప్రార్థన చేయవలెను.

మరల పశ్చత్తాపము యొక్క వాస్తవికతను గూర్చి తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో రెండు నామమును పేర్కొనెను. ఒకటి అల్ హయ్యూ, రెండవది అల్ ఖయ్యూమ్, అల్ హయ్యూ యొక్క అర్థం స్వయముగా సజీవంగా ఉంటూ ఇతరులను సజీవంగా ఉంచడం. అల్ ఖయ్యూమ్ యొక్క అర్థం తాను స్థిరముగా ఉంటూ ఇతరులను స్థిరపర్చువాడు. వస్తువులన్నింటి జీవనం, స్థిరత్వం కేవలం ఈ రెండు నామములపైనే ఆధారపడి యున్నవి. అందుకే అల్ హయ్యూ అతనినే ఆరాధించవలెనని కోరుకుంటున్నది. అందువలనే ఫాతిహాలో ఇయ్యాక నాబుదూ వ ఇయ్యాక నస్తయీన్ అని పేర్కొనడం జరిగినది. అల్ ఖయ్యూమ్ అతని నుండి స్థిరత్వమును ఆశించుచున్నది. అందుకే ఇ ఇయ్యాక నస్తయీన్ అని పేర్కొనడం జరిగినది.

ప్రార్థన చాలా పెద్ద విజయమునకు సురక్షిత కవచం. రోధన, దుఆ వలన యూనుస్ జాతి శిక్ష నుండి రక్షించబడెను. దాన ధర్మములు, రోధన నేరముల నుండి రక్షించునను ఒక గుణపాఠము దీనితో లభించును. స్వప్న వివరణలో ధనమును కార్జముతో పోల్చబడెను. అందుకే దానములిచ్చుట ప్రాణమిచ్చుటతో సమానము. మానవుడు దానము చేయునప్పుడు ఎంతో సత్యము, స్థిరత్వము చూపును. వాస్తవానికి ఆచరణ రూపంలో చేసి ఒక విషయమును చూపనంత వరకు కేవలం నోటి మాటలతో ఏమియును ఒరగదు. సత్యలకు గుర్తింపునించునందుకే దీనిని సత్యము అని అంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దుఆ వైపు శ్రద్ధ కలుగుటకు, ఇస్తిఘ్ఫార్ వైపు శ్రద్ధ కలుగుటకు, ఇతర సత్కార్యముల వైపు శ్రద్ధ కలుగుటకు గృహములలో పుణ్యముల గురించి చర్చ జరగవలెను. ఈ నీరుతోనే పుణ్యము ప్రగతి చెందును. విశ్వాసము దృఢమగును. అల్లాహ్ తఆలా శుభములను పొందుటకు క్రమం తప్పకుండా ప్రార్థించుటతో పాటు అన్ని రకాల దౌర్జన్యము, హింసతో కూడ దూరముండవలెను. ప్రజలకు సహాయమందించు అవసరము కూడ గలదు. అపహాస్యము మాత్రమే జరిగే, ఇతరుల పట్ల ఎగతాళి చేయబడే సమావేశముల నుండి దూరముండవలసిన అవసరమున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరో చోట ఇట్లనిరి. దాన ధర్మముల వలన ఆపదలు తొలగిపోవునని అన్ని మతాలలో ఏకాభిప్రాయము గలదు. ఆపద గురించి అల్లాహ్ తఆలా ముందుగానే తెలిపినచో అది వయీద్ (హెచ్చరిక) గల భవిష్యవాణి అనబడును. దాన ధర్మములతో, పశ్చత్తాపముతో, అల్లాహ్ తఆలా వైపు దృష్టి సారించినచో హెచరిక గల బవిష్యవాణీలు తొలగిపోవును. ఒక లక్ష ఇరువై నాలుగు వేల మంది అవతారపురుషులు దాన ధర్మాల వలన కష్టాలు తిప్పిపోవుననే అభిప్రాయమును కల్గి యుండిరి.

(మల్పూజాత్ సంపుటి 9 పుట 227)

ఒకవేళ కష్టాలు దూరం కానిచో దాన ధర్మాలు, సద్ఖాలు చెల్లించుట వ్యర్థమే అగును. నేను దానములను స్వీకరిస్తానని అల్లాహ్ తఆలా చెప్పినపుడు ఇలా జరుగునని తన సత్పురుషులకు అల్లాహ్ తఆలా తెలిపిన విషయములలో కూడ ఆయా దానములను స్వీకరించగలడు. యూనుస్ జాతి గురించి చేసినట్లు హెచ్చరిక గల భవిష్యవాణి కూడ చేయబడును. అతని జాతి దుఆ, దానము, రోధనతో రక్షించబడెను. వినాశన భవిష్యవాణి తొలగిపోయినది. సందేశహరుల భవిష్యవాణీలు కూడ దాన ధర్మములతో తొలగిపోయినప్పుడు మానవుని స్వంత కర్మల వలన అనగా అల్లాహ్ తఆలాను విస్మరించినందున సంభవించే కష్టములు ఎందుకు తొలగిపోవు. నిశ్చయముగా తొలగిపోవును. కాని ఇందుకు అల్లాహ్ తఆలా ఆదేశము మేరకే మనము రోధన, దుఆ, దానములు చేయవలెను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కోపమును దానము చల్లబరచును. దుష్టత్వ మరణమును దూరము చేయును.

(సునన్ తిర్మిజి, హదీస్ సంఖ్య 664)

మరల ఇట్లనిరి. అర్థ ఖర్జూరము ఇచ్చు స్తోమతి యున్నను దానమిచ్చి అగ్ని నుండి తప్పించుకొనుము.

( సహి బుఖారి కితాబుల్ జకాత్ హదీస్ 1417)

కనుక ఈ విషయములను సదా తమ దృష్టిలో యుంచుకొనుము. హృదయపూర్వకముగా వెలువడిన ఇస్తిఘ్ఫార్ ముందస్తు పాపముల నుండి కూడ రక్షించును, అల్లాహ్ తఆలా కరుణను ఉద్రేకించును. అతని సామీప్యమును అందించును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. అల్లాహ్ తఆలాతో అడిగిన విషయములలో అన్నిటి కంటే ముఖ్యము అతనితో రక్షణ అడుగుట ఇష్టము.

(సునన్ తిర్మిజి కితాబ్ దావత్ హదీస్ 3548)

వచ్చిన ఆపద కంటే రాబోవు ఆపద నుండి రక్షించుటకు దుఆ అధికంగా ఉపయోగపడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ఓ దైవ దాసులారా! మీరు తప్పక దుఆను అలవర్చుకొనుము.

( ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ )

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. పశ్చత్తాపము చేయబడిన పాపము కంటే నిర్లక్ష్య పాపము పెద్దది. ఈ పాపము విషపూరితమై హతమర్చును. పశ్చత్తాపము పడువాడు పాపము చేయనివాని విధముగా యుండును. నిజమైన పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్ చేసిన, తమ గత పాపముల పట్ల క్షమాపణ కోరిన, ఇక ముందు పాపముల నుండి దూరముండు ప్రతిజ్ఞ చేసిన వ్యక్తి పాపములు చేయనివాడగును.

(మల్పూజాత్ సంపుటి 5, పుట 230, ఎడిషన్ 1985)

దుఆ యదార్థమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మనలను అనుగ్రహించుగాక! స్వచ్ఛమైన రీతిలో అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లువారమగుదుముగాక! ఇస్తిఘ్ఫార్ వైపు దృష్టి మళ్లించువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు తమ గత పాపముల క్షమాపణ యాచించవలెను. ఇక ముందు పాపముల నుండి దూరముందుమని ప్రతిజ్ఞ చేసి అందుకు సంపూర్ణముగా ప్రయత్నించవలెను. ఆపదలు తొలగిపోవుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడే విధముగా దానములు చేయువారమగుదుముగాక! సదా అల్లాహ్ తఆలా మనలను తన సంరక్షణలో వుంచుకొనుగాక! ప్రతి శత్రువు వ్యతిరేకుని ప్రతి దాడి నుండి మనలను రక్షించి, వారిపై తిప్ప వేయుగాక! అల్లాహ్ తఆలా భయము కలిగియున్న దాసులలో మనము పరిగణింపబడుదుము గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలకు మనము వారసులమై, భాగస్వాములగుదుముగాక!

సమాధానములిచ్చుటకు ఎన్నుకొనగా, వారు **" బరాహీనే అహ్మదియ్య "** అను ఒక సంచలనాత్మక పుస్తకమును రచించి ఇస్లాం ఖ్యాతిని ప్రపంచమునకు చాటిచెప్పిరి, అంతేగాకా విమర్శకుల విమర్శలన్నియు బూటకమని నిరూపించిరి. ఈ దైవకార్యము ద్వారా వారు ఆసియ ఖండములోనే గాక యూరప్, అమెరికాలో కూడ పేరు ప్రఖ్యాతలు గడించిరి.

మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు అల్లాహ్ నుండి పొందిన ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ మరియు సాంప్రదాయ సందేశహరుల స్థానమును గూర్చి, సువార్త వాణులు, సంభాషణల వాస్తవికతను గూర్చి తెలుపుచూ ఇట్లు నుడివిరి.

**"ఈ గౌరవ స్థానము కేవలము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుట వలననే నాకు లభించినది. నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందని వాడనై, వారిని అనుసరించనిచో, నా కర్మలు ప్రపంచములో నున్న పర్వతములకు సమానమున్నను ఈ గౌరవస్థానము, అల్లాహ్‌తో మాటలాడు భాగ్యము లభించేది కాదు, ఎందుకనగా నేడు ముహమ్మద్ ప్రవక్తృత్వము తప్ప ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి, ధర్మ శాసనము కలిగిన ఏ నూతన ప్రవక్త రాలేరు కానీ, ధర్మ శాసనమునకు లోబడి నడుచుకోగల ప్రవక్త మాత్రం రాగలడు, అట్టి స్థితిలో వచ్చిన వారు ఇస్లాం సమాజములో నున్న వారగుదురు, గనుక నేను ఆ సమాజమునకు చెందిన వాడను మరియు సందేశహరున్ని కూడ".**

(తజల్లియాతె ఇలాహియ్యాహ్ – రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411)

గౌరవనీయులైన శ్రోతలారా! ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ మానవాళి మార్గదర్శనముకై అవతరించినట్లే వారి శిష్యునిగా ప్రభవించిన అహ్మద్ గారు కూడ ప్రపంచములోని సర్వ మానవాళి మార్గదర్శనము కొరకు అవతరించారని, అదే విధముగా ప్రవక్త గారి భవిష్యవాణుల ప్రకారం మత యుద్ధాలను అంతమొందించి మత సామరస్యమును, న్యాయమును, శాంతిని బోధించుటకు పంపబడిరని మా విశ్వాసము. ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆరాధన, సత్ ప్రవర్తన, తోటి మానవులకు హాని కల్గించరాదని, సాధ్యమైనంత వరకు మానవ సేవలో నిమగ్నము కావలెనని తమ అనుచరులకు వారు నొక్కి చెప్పిరి. అంతేగాకా వారు తమ చివరి పుస్తకము **" శాంతి సందేశము"** లో ఇతర ధర్మ స్థాపకులను నిందిండము సరికాదని పేర్కొనిరి. ప్రపంచములో అవతరించిన ప్రవక్తలందరిని, అనగా, ఆదమ్ (అ), జోరోస్టర్ (అ), ఇబ్రాహీమ్ (అ), మూసా (అ), ఈసా (అ), శ్రీ కృష్ణ (అ), శ్రీ రాముడు (అ), బుద్ధుడు (అ), కన్ఫూషియస్ (అ), గురు నానక్ (అ) మొ॥ వారిని శాంతి సందేశముతో అల్లాహ్ తాలాయే అవతరింప జేసినాడని, అందుకే వారిని గౌరవించుట అని వార్యమని కూడ బోధించిరి.

ప్రపంచములో మత సామరస్యమును ఏర్పాటు చేయుటకు, ప్రపంచ వాసులు కోల్పోయిన సత్కార్యములను పునరుద్ధరించుటకు వారు తమ జీవితమంతయు కృషి చేసిరి. అందుకై ప్రసంగాలు చేయుచూ, వేలాది కర ప్రతాలు ప్రచురించుతూ, 80కి పైగా పుస్తకములు రచించి సర్వ జాతులు, సర్వ ధర్మముల మధ్య సత్సంబంధాలేర్పరచి ప్రపంచమంతయు ఒకే సాంస్కృతి, ఒకే సాంప్రదాయమును నెలకొల్పుటకు ఎంతగానో ప్రయత్నించిరి. అంతేగాకా అన్ని రకాల హింసాత్మక చర్యలనన్నింటిని ఖండిస్తూ, నేటి కాలంలో రక్తం చిందించే ఖడ్గపు జిహాద్‌లు రద్దు చేయబడినవని, వాటికి బదులు కలము ద్వారా జిహాద్ చేయమని ప్రోత్సహించిరి. అనగా ప్రింట్ & మీడియా ద్వారా స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను, ఇస్లాం ధర్మ కాంతిని ఇతరులకు అందిస్తూ, తమలో కల్మషము లేని మార్పుకు ఎల్లవేళల ప్రయత్నించుటకు ప్రాధాన్యత నివ్వమని వారు ఆచరణాత్మకముగా ప్రకటించిరి.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు క్రీ.శ. 1891లో ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌నని ప్రకటించుకొనిరి. ఫలితముగా అల్లాహ్ తాలా 1894 సం॥రపు రంజాన్ మాసంలో తూర్పు దేశాలలో, 1895 వ సంవత్సరములో పశ్చిమ దేశాలలో సూర్య, చంద్ర గ్రహణములు ద్వారా మరియు ఇతర అనేక సంకేతముల ద్వారా వీరి సత్యమును నిరూపించగా, నిరుపేదలు మొదలుకొని జమ్మూ కశ్మీర్ ఆస్థాన వైద్యులైన ప్రముఖులు హకీమ్ నూరొద్దీన్ గారు, అఫ్ఘనిస్తాన్ చక్రవర్తులకు రాజ్య కిరీటము తొడిగే అబ్దుల్ లతీఫ్ లాంటి వారు ఎందరో అహ్మద్ గారిని విశ్వసించిరి. వారి జీవిత కాలంలోనే 4 లక్షలకు పైగా అనుచరులు వారిని అనుసరించ సాగిరి.

వారు తమ జీవితపు చివరి కాలంలో అల్లాహ్ ఆదేశానుసారము మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారము, సత్యమైన ఇస్లామియా ఖిలాఫత్ నీడను పోలిన ప్రవక్తృత్వ సంప్రదాయపు ఉత్తరాధి కారత్వమునకు పునాది వేస్తూ (ఇన్షాఅల్లాహ్) **"ఈ ఖిలాఫత్ ప్రళయము వరకు కొనసాగునని"** నుడివిరి.

వారు పరమపదించిన తరువాత వారి భవిష్యవాణి ప్రకారం అహ్మదియ్య ముస్లిం సమాజంలో మే 27, 1908న ఉత్తరాధి కారత్వము ప్రారంభమైనది. ప్రపంచములోనే ఆధ్యాత్మిక నాయకత్వము గల ప్రప్రథమ మరియు ఏకైక సంస్థగా అహ్మదియ్య ముస్లిం సమాజంను చెప్పుకోవచ్చును. నేడు ఐదవ అధినేత హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు లండన్ కేంద్రముగా సారథ్యం వహించుచున్నారు. ఈ సంస్థ వారి ఆధ్వర్యములో అత్యంత వేగంగా తన లక్ష్యము వైపు పరుగిడుచు, ఒకవైపు ఇస్లాం నిజమైన విద్యను ముస్లింలకు అందిస్తూ, మరోవైపు మానవ సేవలో తలమునకలై యున్నది.

వివిధ దేశాలలో 500ల పైగా పాఠశాలలు, 38కి పైగా ఆసుపత్రులను, 650 హోమియోపతి డిస్పెన్సరీలను నిర్మించి రోగులకు ఉచిత సేవలందిచడమే గాకా, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయుచూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోంటుంది. దారిద్ర రేఖకు దిగువనున్న వారికి మౌలిక సదుపాయములు కల్పించుతూ, ఇండ్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణం లాంటి మహత్తర కార్యక్రమములను చేపట్టుతుంది. ప్రపంచంలో కొన్ని వేల సంఖ్యలో మస్జిద్‌లను, మిషన్ హౌజ్‌లను నిర్మించినది. 700 సంవత్సరాల తరువాత స్పేయిన్ మరియు ఆస్ట్రేలియా వంటి దేశాలలో కూడ మొట్ట మొదటి మస్జిద్‌ల నిర్మాణం చేపట్టు భాగ్యమును కూడ ఈ జమాఅత్‌యే దక్కించుకున్నదని సగర్వముగా తెల్పుకొనుచున్నాము. 70 కన్న అధిక భాషలలో పవిత్ర ఖుర్ఆన్‌ను అనువదించి ముద్రించెను. యువతరాన్ని అశ్లీల ప్రసారాల నుండి రక్షించుటకు, ఇస్లాం నిజమైన బోధనలను అనగా శాంతి, సామరస్య సందేశమును 24 గం॥ల ప్రసారాలతో కూడిన ఒక సాటిలైట్ టి.వి చానెల్ ఎం.టి.ఏ, అల్ ఇస్లాం డాట్ ఆర్గ్ వంటి వెబ్‌సైట్ మరియు వేలాది దిన, మాస పత్రికల ద్వారా ప్రచారము చేయుచున్నది. ఒక స్వతంత్ర సంస్థ **"హ్యుమేనిటి ఫస్ట్"** ద్వారా జమాఅత్ సేవకులు కుల మతాలకు అతీతంగా కరువు కాటక ప్రాంతాల ప్రజలకు సహాయము నందిస్తూ, భూకంప ప్రభావితులను, వరద భాధితులను ఆదుకొనుచు ప్రపంచ నలుమూలలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

అంచలంచెలుగా ఎదుగుతూ ఈ సంస్థ నేడు భారత దేశ సరిహద్దులు దాటి ప్రపంచములోని 209 దేశాలలో కోట్లాది సభ్యులతో స్థిరపడినది. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ రెండవ ఉత్తరాధికారులు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ జమాఅత్ అంతర్గత, బహిర్గత పటిష్టత, ప్రగతి కొరకు **"అత్ఫాలుల్ అహ్మదియ్య"** **"ఖుద్దాముల్ అహ్మదియ్య"** **"అన్సారుల్లాహ్"**, **"నాసరాతుల్ అహ్మదియ్య"** **"లజ్న ఇమా ఇల్లాహ్"** అను 5 శాఖలను ఏర్పరిచిరి. మూడవ ఉత్తరాధికారులు హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ గారు సంస్థకు " అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు" అను నినాదము అందించగా, నాల్గవ ఉత్తరాధికారులు హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ గారు మానవత్వమే ధర్మమునకు మొదటి మెట్టు అని పేర్కొనుచూ " **మానవత్వం జిందాబాద్ "** అను నినాదమును వెలుగెత్తి చాటిరి. నేడు ఈ జమాఅత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ముస్లింల నాయకత్వం వహిస్తూ, అభివృద్ధి చెందిన దేశాలలో, అగ్ర రాజ్యలలో పర్యటిస్తూ, వారి పార్లమెంట్ సభలలో, సమావేశాలలో ప్రసంగిస్తూ ప్రపంచ సుస్థిరతకు, శాంతి స్థాపన కోసం ఎంతోగానో కృషి చేయుచున్నారు.

గౌ॥ శ్రోతలారా! మొట్టమొదటి ముస్లిం నోబెల్ బహుమతి గ్రహిత ప్రొ॥ అబ్దుస్సలాం గారు, యు. ఎన్.ఓ లో చీఫ్ జస్టిస్‌గా సేవలందించిన మొట్ట మొదటి ముస్లిం న్యాయమూర్తి గౌ॥ జఫరుల్లాహ్ ఖాన్ గారు కూడ మా సంస్థ సభ్యులేనని మేము సవినయముగా తెలుపుచున్నాము.

స్వదేశమును ప్రేమించడం, దేశ సాంస్కృతిని కాపాడడం, రాజ్యాంగాన్ని గౌరవించడం విశ్వాసంలో భాగమని మా సంస్థ సభ్యులు నమ్ముదురు. ప్రభుత్వానికి వ్యతిరేకముగా నిర్వహించే ఏ ధర్నాలలో, ఏ ర్యాలీలలో మేమెన్నడు పాల్గొనలేదు. ఇందుకు మా 123 సం॥ చరిత్ర సాక్ష్యము. చట్టబద్ధమైన హక్కులను కూడ హింసతో కాకుండ శాంతి యుతముగానే సాధించాలి అనునదే మా అభిమతం. పవిత్ర ఖుర్ఆన్ బోధనానుసారం స్వార్ధంను వీడి, దైవభీతితో ప్రతి ఒక్కరికి సమన్యాయము చేస్తూ, నిత్యవసర వస్తువులను అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పించినచో ప్రజా వ్యతిరేకతను అరికట్టి, ప్రజలకు శాంతియుత జీవనమును అందించగలమనేది మా నమ్మకం.

శ్రోతలారా! నేటి ఇస్లామి విశ్వవ్యాపిత సోదర భావము, సౌభ్రాతృత్వము, జమాఅతే అహ్మదియ్యకు ఖిలాఫతే అహ్మదియ్య ద్వారా లభించిన ఒక గొప్ప వరం. దాని ఫలితముగానే నేడు ప్రపంచ నలు దిక్కులలో నున్న అహ్మదియ్యులందరు ఒక శరీరమునకు చెందిన అవయవముల వలె ఒక పిలుపుపై నిలుచుందురు, కూర్చుందురు, వాస్తవమునకు ఇదియే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన నిజమైన ఇస్లాం. అందుకే మిర్జా గులాం అహ్మద్ గారు తమ పద్యములో ఒక పంక్తిని ఇలా వ్రాసిరి.

**సహృదయముతో నా ఆహ్వానమును స్వీకరించుము, ఇందులోనే మీ క్షేమము గలదు.**

**కౄర స్వభావికులు నలువైపులున్నారు, మీ కుశలతకు నేను ప్రకారమును.**

కనుక రమ్ము! ముందుకు సాగుము! అల్లాహ్ యొక్క ఈ పిలుపును స్వీకరించుము. దైవ సన్నిదిలో మ్రొకరిల్లుచూ **"మాకు సన్మార్గం చూపుము"** అను ప్రార్థనను తరుచుగా పఠించుటము, ఈ పిలుపును స్వీకరించుటకు తమ హృదయ ద్వారములు తెరవమని ప్రాధేయపడుము. ఎందుకనగా వివిధ ధర్మాలలో పేర్కొనట్లుగా కలియుగ అవతార పురుషుని అవతరణ సమయం గడిచిపోయి నేటికి సుమారు 100 సంవత్సరములు దాటినవి. ఈ విషయమునే ప్రస్తావించుతూ అహ్మదియ్య ముస్లిం సమాజ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు ఎంతో బాధతో ఇట్లు తెల్పిరి:

**ఈ సమయం, మసీహ్ అవతరించు సమయమే ! నేను మసీహ్‌గా రానిచో మరొకరు వచ్చేవారు!!**

**ఓ జాతి ప్రజలారా! సూర్యుడు ఉదయించెను రమ్ము!. ఆ అంధకార కూపంలో రాత్రింబవళ్ళు ఎంతకాలమని వేచియుందురు!!.**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 23-30 MAR 2017 Issue No. 12-13

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


**ఇమామ్ మహ్దీ అన్వేషణలో ఇస్లాం ప్రపంచము :**

**“ఇస్లాం నామ మాత్రముగా మిగులును, పవిత్ర ఖుర్ఆన్ పదాల రూపంలో నుండును, వైభవోపేతమైన మస్జిద్‌లు నిండియుండును కాని దార్శనికత లోపించును. వారి మత గురువులు, భూమిపై అధములుగా పరిగణింపబడుచుందురు, ఉపద్రవము, ద్రోహము వారి నుండే పుట్టి వారివైపే తిరిగిపోవును”**

**అజ్ఞాన ముస్లింలను తప్పుద్రోవ పట్టించుటకు వారిలో అనుమానాలు పుట్టించుటకు నవూజు బిల్లాహ్ అహ్మదీయులు, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించరని, వీరి కలిమా, ఖిబ్లా, ఖుర్ఆన్ మొదలగునవి వేరని, నిందారోపణలు చేయుచూ, బూటకములు పలుకుచున్నారు.**

నేటి ప్రపంచ పరిస్థితులు అందరికి తెలిసినవే. నలు వైపుల పీడనము, మోసము రాజ్యమేలుచున్నది. ఇస్లాం ను గూర్చి ఏ మాత్రం అవగాహన లేని వారందరు ఈ పరిస్థితులకు ముస్లిములను బాధ్యులుగా చేయుచున్నారు. కొన్ని ముస్లిం వర్గములు, సంస్థలు ముస్లిం దేశాలలోనే కాకుండా ముస్లిమేతర దేశాలలో కూడ ఇస్లాం పేరున హింస, దౌర్జన్యమునకు పాల్పడుచున్నవి. వాస్తవానికి వారి చర్యలకు, ఇస్లాం బోధనలకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఇదంత ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారము ముస్లిములలో ఈ పిరిస్థితులు పుట్టించబడినవి, నేడు కూడ పుట్టించబడుచున్నవి. ఇందులో ఎలాంటి అనుమానంనకు తావు లేదు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇటువంటి శక్తుల ముందు లొంగిపోయే కొందరు ముస్లిములు, దాంబికుల వలనే నేడు ఇస్లాం అధికంగా నష్టపోవుచున్నది. ఏది ఏమైనప్పటికి ప్రపంచ స్థితులు చాలా క్లిష్టముగా మారినవి. కొందరు ముస్లిముల తప్పుడు చర్యల వలన ఇస్లాంను అపనిందకు గురి చేయు అవకాశము ఇతరలకు లభిస్తున్నది. వీటి వలన అహ్మదీ ముస్లిములమైన మేము ఒకింత ఇబ్బందికి గురవుచున్నాము. అందుకే ఇలాంటి శాంతి సదస్సులను నిర్వహిస్తూ ఇస్లాంపై గల అపోహలను నివృత్తి చేయుచూ, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించుచున్నాము. దైవం మా ఈ చిన్న ప్రయత్నాన్ని స్వీకరించి ఉత్తమ ఫలితములు అందించును గాకా! (ఆమీన్)

ఈ సంక్షిప్త శీర్షిక తరువాత నేను నా అసలు అంశం వైపు వచ్చెదను.

అల్లాహ్‌తాల సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా పదవిపై నియమించి, సంపూర్ణ, శాశ్వత ధర్మశాసనమైన పవిత్ర ఖుర్ఆన్‌ను నొసంగి ప్రపంచము మొత్తమునకు కరుణామయునిగా అవతరింప జేసెను. ఫలితముగా ప్రకాశవంతమైన ఇస్లాం శిక్షణాకాంతులు ప్రపంచ అధిక భాగమును తన ఒడిలోకి చేర్చుకొనెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తదుపరి, వారి ఉత్తరాధికారులు, ధర్మసంస్కర్తల ద్వారా సుమారు వెయ్యి సంవత్సరముల వరకు ఈ శాంతి భద్రతలనిచ్చు శిక్షణ ప్రజ్వరిల్లెను, కాలక్రమేణా ముస్లింలు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ప్రవక్త సాంప్రదాయములను విస్మరించి దుష్కార్యములలో మునిగి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి,

**“ఇస్లాం నామ మాత్రముగా మిగులును, పవిత్ర ఖుర్ఆన్ పదాల రూపంలో నుండును, వైభవోపేతమైన మస్జిద్‌లు నిండియుండును కాని దార్శనికత లోపించును. వారి మత గురువులు భూమిపై అధములుగా పరిగణింపబడుదురు, ఉపద్రవము, ద్రోహము వారి నుండే పుట్టి, వారివైపే తిరిగిపోవును”**

కి అనుగుణముగా నడుచుకో సాగిరి.

కాని అట్టి కాలంను గూర్చి ముసల్మానులలో ఏర్పడు భయాందోళనలను పారద్రోలుటకు మరియు వారి మనోధైర్యంను స్థిరపర్చుటకు అల్లాహ్‌ను నుండి జ్ఞానంను పొంది, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనువెంటనే,

**“అట్టి ఉపద్రవ కాలమునందు విశ్వాసము కృత్తికా నక్షత్రమునకు చేరుకున్నను, పారసీకులలో నుండి ఒక వ్యక్తి లేదా కొందరు ఆ విశ్వాసమును అచటి నుండి తెచ్చి లోకుల హృదయాలలో స్థాపింతురు.”**

అనే శుభవార్తను కూడ అందించిరి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ శుభవార్తలను అందిస్తూ విశ్వాసమును కృత్తికా నక్షత్రము నుండి తెచ్చు వ్యక్తినే మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అని నామకరణం చేసినట్లు ఇబ్నెమాజలో గలదు. అనగా **“లల్ మహ్దియ్యు ఇల్లా ఈసా”** మసీహ్, మహ్దీ రెండు ఒకరి బిరుదులే. ఈ అంతిమ కాలపు వాగ్దాత్తను న్యాయ నిర్ణాయకులుగా, న్యాయమును స్థాపించువారిగా, ఈసాను గూర్చి గల అసత్య కథనాలను రూపుమాపు వారిగా కూడ పేర్కొనిరి. అంతేగాకా వారి కాలము నందు ఖడ్గయుద్ధములు నిషేధించబడునని వార్తనిచ్చుచూ **“యజవుల్ హర్బ్”** అని ప్రవక్త గారు మరల తెలిపిరి. అనగా ఈ అంతిమ కాలములో అవతరించు వారి యుగము, కేవలము హృదయాలను పరిశు ద్ధపరచి, శాంతిభద్రతల నిచ్చు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ప్రచారము చేయు కాలమై యుండును, సత్యవంతులైన ఇమామ్ మహ్దీ ఆగమనము తరువాత, రమజాన్ మాసము నందు చంద్రునికి గ్రహణ తేదీలలో మొదటి రాత్రి, సూర్యునికి గ్రహణ తేదీలలోని మధ్య రోజు గ్రహణమేర్పడునని కూడా శుభవార్త నిచ్చియుండిరి. (దారెఖుత్నీ)

అంతేగాకా రాబోవు వాగ్దాత మసీహ్ ఆవశ్యకతను తెలుపుచూ ప్రవక్త (స.అ.సం) గారు ఇట్లు తెల్పిరి:

**“ఓ ముస్లిం జనులారా! మీరతనిని ఎప్పుడు చూచిననూ శీఘ్రగతిలో అతని శిష్యత్వములో చేరుడు. అతనిని చేరుటకు మంచు దిబ్బలను మోకాళ్ళతో దాటవలసి వచ్చిననూ వెనుకాడకుము, ఎందుకనగా అతడు అల్లాహ్ వాగ్దాత్త అయిన మహ్దీ”.**

అని, శుభవార్త నిస్తూ వాస్తవమునకు మసీహ్ మౌవూద్ ఇస్లాం సమాజంలోని వాడై, తన దాస్యత్వములోనే అవతరింపబడునని కూడ క్లుప్తముగా తెల్పిరి.

కావున పదమూడవ శతాబ్దాంతములో అనేక మంది ధర్మపండితులు అల్లాహ్‌తో జ్ఞానము పొంది ఇమామ్ మహ్దీ వచ్చు కాలము ఈ శతాబ్దామేనని తెలిపియుండిరి.

అందులకే **“ప్రళయ దినము ఆసన్నమైనది. ఇమామ్ మహ్దీ వచ్చుటకు సంసిద్ధముగా నున్నారు”** అను విషయమును వైభవోపేతమైన అల్లాహ్ నాకు తెలిపెను అని తఫ్‌హీమతే ఇలాహియ్యలో హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ ముహద్దిస్ దహ్ల్వీ రహమతుల్లాహి అలైహి గారు నుడివిరి.

ప్రియమైన సోదర సోదరీమణులారా! అల్లాహ్ తాలా తన వాగ్దానాలను మరియు తన ప్రియుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులను పూర్తిచేయుచూ ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం పదునాల్గవ శతాబ్దారంభములో అనగా ఆంగ్లేయ క్యాలెండర్ ప్రకారం 1880 వ సంవత్సరములో హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను ఈ యుగ పురుషునిగా, ధర్మ సంస్కర్తగా అవతరింపజేసి, ఆ తదుపరి వారికి వాగ్దాత మసీహ్, వాగ్దాత మహ్దీ అనే పదవులను నొసంగెను. ఈ విషయమును గూర్చి తెలుపుచూ మిర్జా గులాం అహ్మద్ గారు ఒక చోట ఇట్లు ప్రకటించిరి.

**“నేను అతని (అనగా అల్లాహ్) వైపు నుండి వాగ్దాత మసీహ్, వాగ్దాత మహ్దీనని, అంతర్గత, బహిర్గత స్పర్థల నిర్ణాయకుడినని అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన పరిశుద్ధ సువార్త వాణి నాకు తెలిపెను”.**

(అర్బయీన్ మొదటి భాగము, పుట 3, రుహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 345)

శ్రోతలారా! మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారు క్రీ.శ. 1835 సంవత్సరము అనగా 1250 సం॥ హిజ్రీలో జన్మించిరి. అల్లాహ్ ఆజ్ఞానుసారము మార్చి 23, 1889లో బైఅత్ గైకొనుట ప్రారంభించిరి. దానికి పది నిబంధనలను సూచించిరి. వాటిలో అల్లాహ్ తప్ప మరొకరిని ఆరాధించరాదని, అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశాలను అనుసరించవలెనని, పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా ఆచరించవలెనని, ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ సలుపవలెనని, హజ్రత్ ముహమ్మద్ (సల్లం) మేలును జ్ఞప్తియందుంచుకొని దురూద్ పంపవలెనని, మానవ సేవలో నిమగ్నమై యుండవలెనని ఇస్లాం నియమములను వివరించిరి. ఈ విధముగా వారిని విశ్వసించగా ఏర్పడిన సమాజంనకు “అహ్మదియ్య ముస్లిం జమాఅత్” అని నామకరణం చేసిరి. అంతేగాని ఇది ఏదో ఒక నూతన ధర్మం లేదా మానవ సృష్టి కాదు, అంతకు మించి రాజకీయ పార్టీ ఏ మాత్రం కాదు.

వారు తమ అవతరణ ఉద్దేశమును గూర్చి వివరించుతూ ఒక చోట ఇట్లు తెల్పిరి:

**“ దైవము, అతని మానవుల మధ్య ఏర్పడిన అంతరమును తొలగించి, వారి మధ్య దృఢమైన పవిత్ర బంధమును ఏర్పాటు చేయుటకు దేవుడు నన్ను నియమించెను. సత్యపు శక్తితో, మత సామరస్యముతో ప్రపంచ వాసులు కోల్పోయిన సత్కార్యములను పునరుద్ధరించి, దైవానుగ్రహముతో నేను శాంతిని స్థాపించెదను”.**

( ఇస్లాం విశిష్టతలు, సంపుటి 4, పుట 3)

వాస్తవానికి వారు అవతరించిన సమయంను చూసినచో ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ఇస్లాం సాంప్రదాయాలను వీడి, దైవ ప్రీతికి దూరమై అపజయాలను మూట గట్టుకుంటున్న సమయమది. ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై వివిధ దుష్టశక్తులు ఆరోపణాస్త్రాములు సంధించుచున్న సమయమది. ఇస్లాం ధర్మం క్షీణ దశకు చేరుకుంటున్న సమయమది. అట్టి దయనీయ స్థితిని చూసి తల్లడిల్లుచున్న అహ్మద్ (అ) గారిని దైవం తన అనుగ్రహముతో దుష్ట శక్తుల ఆరోపణాస్త్రాములకు దీటుగా సాక్ష్యధారాలతో

( 11వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz